చిత్తూరు నగరాభివృద్ధికి పటిష్ట చర్యలు : కలెక్టర్

విశాలాంధ్ర - చిత్తూరు: చిత్తూరు నగరపాలక సంస్థ పరిధిలో నగర ప్రజలకు మెరుగైన సౌకర్యాలను కల్పించి, జీవన ప్రమాణాలను పెంపొందిం చేందుకు అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ యం. హరి నారాయణన్ పేర్కొన్నారు. గురువారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఎంఎల్ఏ ఆరణి శ్రీనివాసులుతో కలిసి మునిసిపల్ కమి షనర్అరుణ,ఇంజనీరింగ్ అధికారులతో చర్చించారు. కలెక్టర్ మాట్లాడుతూ చిత్తూరు నియోజక వర్గ అభివృద్ధిపై ఇటీ వల రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి నిర్వహించిన సమీక్ష సమా వేశంలో పలు నివేదికల ను సమర్పించడం జరిగిందని ఇందులో భాగంగా నగర పాలక పరిధి లో డ్రైనేజీ వ్యవస్థలు చక్కదిద్దేందుకు పలు కాలనీలు, ప్రధాన కూడళ్లలో నూతన డ్రై నేజీలనునిర్మించడం పాడైన వాటిని మర మ్మత్తుల చేయడం తద్వారా వర్షాలు కురిసినప్పుడు నిమి షాల్లోనే వర్షపు నీరు వెళ్లిపోయేలా పారిశుద్ధ్య నిర్వ హణకు అధిక ప్రాధా న్యత ఇస్తున్నామన్నారు.. స్ట్రీట్ లైట్స్ మరియు త్రాగునీటి సమస్య లేకుండా అవసరమైన చర్య లు,నగర వాసుల జీవన ప్రమాణాల ను పెంపొందించి, ఆహ్లాదకర వాతావర ణం అందించడం లో భాగంగా పార్కుల అభివృద్ధి తదితర అంశాలపై దృష్టి సారించాలని కలెక్టర్ కమిషనర్ కు సూచిం చారు..గంగినేని చెరు వు,కట్టమంచి చెరు వు వద్ద పచ్చదనం పెంపునకు చర్యలు చేపడుతున్న నగర పాలక సంస్థ పరిధి లో మొత్తం పచ్చ దనం పెంపునకు చర్యలు చేపట్టాలని సూచించారు. క్లీన్ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా 50 డివిజన్‌ల పరిధిలో ప్రతి ఇం టికి వెళ్లి తడి, పొడి చెత్తను వేరు వే రుగా సేకరించడం జరుగు తున్నదని. 11 వార్డు ల్లో ప్రత్యేక క్లాప్ వాహనాల ద్వారా ఇంటింటి చెత్త సేక రణ జరుగు తున్న దని కమిషనర్ కలె క్టర్‌కు వివరించారు.

అటవీ సంరక్షణ అనేది ప్రతి ఒక్కరిభాధ్యత

తిరుపతిలో అటవీ అమరవీరుల సంస్మరణ దినం - అటవీ సంస్మరణ దినాన్ని పురస్కరించుకుని బ్లడ్ డొనేషన్ క్యాంప్‌ను ప్రారంభించిన మంత్రిపెద్దిరెడ్డి

విశాలాంధ్ర - తిరుపతి : అటవీ అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా విధి నిర్వహణ లో ప్రాణ త్యాగాలు చేసిన అటవీ అమరవీరులను స్మరించు కోవడం, అటవీ సంరక్షణ మన ప్రతిఒక్కరి భాధ్యత అని రాష్ట్ర అటవీ, పర్యావరణ, విద్యుత్, భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. తిరుపతి జూ పార్క్ సమీపంలో గురువారం ఏర్పాటు చేసిన అటవీ అమరవీరుల సంస్మరణ దినం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ముందుగా విధి నిర్వహణ లో ప్రాణ త్యాగాలు చేసిన అటవీ అమరవీరులకు పుష్ప గుచ్చాలు సమర్పించి, రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. కొంత మంది అటవీ అధికారులకు ఆయుధాలు పంపిణీ చేసిన అనంతరం సమావేశంలో మంత్రి మాట్లాడుతూ పూర్వ కాలం నుండి ఎంతో మంది అటవీ సంపద దోచుకుంటుంటే, ఆ సంపదను రక్షించే పనిలో అటవీ శాఖ సిబ్బంది నిమగ్నమై ఉన్నారని , అటవీ సిబ్బంది కష్టాల గురించి ఆలోచన చేసి శ్రీ వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అటవీ శాఖ మంత్రిగా అధికారులకు 360 కొత్త వాహనాలు అందించామని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఎర్ర చందనం అధికంగా ఉన్న 24 డివిజన్ ల ఐఎఫ్ఎస్ అధికారులకు గన్ మ్యాన్ లను అందించామని తెలిపారు. రాష్ట్రంలో 1939 నుండి నేటి వరకు 23 మంది అటవీ అధికారులు, సిబ్బంది విధి నిర్వహణ లో ప్రాణాలు అర్పించండం బాధాకరమని, అందులో నలుగురు ఔట్ సోర్సింగ్ సిబ్బంది కూడా ఉన్నారని ప్రాణ త్యాగాలు చేసిన వారిలో అత్యధిక శాతం మన ప్రాంతం నుండే ఉన్నారని ఎర్రచందనం ను కాపాడుకునే బాధ్యత లో వారు అసువులు బాసారని విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన వారి కుటుంబాలకు అండగా ఉంటామని తెలిపారు.రాష్ట్రవాసి, రాజమండ్రికి చెందిన ఐఎఫ్ఎస్ అధికారి పి.శ్రీనివాస్ 1991 లో కర్ణాటక లోనీ చామరాజనగర్ లో విధులు నిర్వహిస్తూ 1991 నవంబర్ 10 న గంధపు చెక్కల స్మగ్లర్ వీరప్పన్ చేతిలో అసువులు బాసారని అప్పటి నుండి ఈరోజు ను అటవీ అమరవీరుల సంస్మరణ దినంగా జరుపు కుంటున్నామని అన్నారు. రాష్ట్రంలో ఉన్న 1.62 లక్షల చదరపు కిలోమీటర్ల ప్రాంతం లో 37392 చదరపు కిలోమీర్లకు పైగా అటవీ ప్రాంతం విస్తరించి ఉందని ఇది 22.94 శాతం మాత్రమే ఉందనీ, అటవీ విస్తరణ ను మరింతగా పెంచేందుకు సిఎం శ్రీ వైఎస్ జగన్ కృషి చేస్తున్నారని తెలిపారు. ఇందులో భాగంగా పంచాయతీరాజ్ మంత్రిగా ఉండి అవెన్యూ ప్లాంటేషన్ చేశామని, ఫారెస్ట్ నర్సరీ అభివృద్ధి చేయడం, అటవీ జంతువుల సంరక్షణతో పాటు, ఆదాయార్జన పై కూడా దృష్టిపెట్టి ఇప్పటికే ఎకో టూరిజం ను అందుబాటులోకి తెస్తున్నామని తద్వారా ప్రజలకు ఆహ్లాదం, ఆరోగ్యం మాత్రమే కాకుండా అటవీ పై మరింత అవగాహన పెరిగేందుకు ఉపయోగ పడుతుందని తద్వారా స్మగ్లింగ్ తగ్గే అవకాశం ఉందని అన్నారు. ప్రపంచ ప్రసిద్ధి గాంచిన ఎర్ర చందనం మన రాష్ట్రంలోని ఇదే ప్రాంతంలో, ఇదే శేషాచలం అడవుల్లో ఉండటం మనకు గర్వ కారణమని గతంలో అటవీ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో జూ లో యనిమల్ ఎక్స్చేంజ్ ప్రోగ్రాం కోసం ఒక డైరెక్టర్ పోస్ట్ ఏర్పాటు చేశామని రానున్న రోజుల్లో జూ పార్క్ లను అభివృద్ధి చేసేందుకు మరింత కృషి చేస్తామని తెలిపారు. సమావేశ అనంతరం ప్రాంగణంలోని బ్లడ్ డొనేషన్ క్యాంప్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో జెడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, పిసిసిఎఫ్ మధుసూధన్ రెడ్డి, ఎంపి గురుమూర్తి, ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి, అడిషనల్ పి.సి.సి.ఎఫ్ గోపీనాథ్, కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ నాగేశ్వర్ నాయుడు, జూ పార్క్ క్యురేటర్ సెల్వం, తిరుపతి డి.ఎఫ్.ఓ సతీష్ రెడ్డి, చైతన్య కుమార్, ఎస్.వి.యు బయోట్రిమ్ అధికారి యశోద బాయి, నరేంద్రన్, అనురాగ్ మీనన్ తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి అభివృద్ధి పనులపై దృష్టిసారించండి: మేయర్, కమిషనర్

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి అభివృద్ధి పనులపై దృష్టి సారించి పనులను వేగవంతం చేయాలని ఇంజనీరింగ్ అధికారులనుద్దెసించి తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ అనుపమ అంజలి అన్నారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో గురువారం మునిసిపల్ కార్పొరేషన్ సూపరింటెండెంట్ ఇంజనీర్ తిరుమాలిక మోహన్, మునిసిపల్ ఇంజనీర్లు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, డిఈలతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ అనుపమ అంజలి మాటాదుతూ చేపట్టిన పనులు కూడా ఆలస్యం అవుతున్నాయనే విషయాన్ని ప్రస్థావిస్తూ టెండర్లు దక్కించుకొని పనులు మొదలుపెట్టని వారికి నోటీసులు జారీ చేయాలని, స్పందన లేని కాంట్రాక్టులను రద్దు చేసి తిరిగి టెండర్లు పిలవాలన్నారు. అదేవిధంగా అభివృద్ధి పనులు పూర్తయిన వాటికి ప్రారంభోత్సవం ఏర్పాటులు చేయాలన్నారు. మాస్టర్ ప్లాన్ రోడ్లను మరింత వేగవంతం చేయాలని వారు కోరారు. తిరుపతి వేగవంతంగా అభివృద్ధి చెందాలంటే ప్రధానంగా మాస్టర్ ప్లాన్ రోడ్ల పనులను సరవేగంగా పూర్తి చేయాలన్నారు. ఇప్పటికే మాస్టర్ ప్లాన్ రోడ్లను అందరి సహకారంతో పూర్తి స్థాయిలో ప్రాధమికంగా ఓక రూపును తీసుకొచ్చిన విషయాన్ని మేయర్, కమిషనర్లు ప్రస్థావిస్తూ మాస్టర్ ప్లాన్ రోడ్ల విస్తరణలో రోడ్డును వెడల్పు చేసే ప్రకియలో స్థలం కోల్పోతున్న వారికి టిడిఆర్ బాండ్లను ఆలస్యం కాకుండా అందించి పనులను వేగవంతం చేయాలన్నారు. గొల్లవాణి గుంట స్టేడియం గురించి మాట్లాడుతూ ఆలస్యమైన పనులను త్వరగా పూర్తిచేసి స్టేడియంను ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని ఆదేశించారు. కొర్లగుంట మాస్టర్ ప్లాన్ రోడ్ వెడల్పు చేసే పనులను మరింత వేగవంతం చేసి నగరాభివృద్ధికి ఇరుకు రోడ్డును వెడల్పు చేసి ప్రజలకి అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. టెండర్లు దక్కించుకొని పనులను పూర్తి చేసిన వారికి ప్రాధాన్యత ఇచ్చి ప్రోత్సహించడం జరుగుతుందనే విషయాన్ని కాంట్రాక్టర్లకు తెలియజేయాలన్నారు. ఈ సమావేశంలో ఎస్.ఈ మోహన్, ఎం.ఈలు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, డి.ఈలు విజయ కుమార్‌రెడ్డి,సంజయ్‌కుమార్,మహేష్, నరేంద్ర, దేవిక, గోమతి, టి.ఓ తేజస్వి, టిఎ కళావతి పాల్గొన్నారు.

చంద్రగిరి అయ్యప్ప స్వామి దేవస్థానంలో పడిపూజ

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి మండలం ఐతేపల్లిలో గల శ్రీ సుందరగిరి అయ్యప్ప దేవస్థానం నిర్వహించే పడిపూజ మహోత్సవంలో పాల్గొని అయ్యప్ప కృపకు పాత్రులు కావాలని సుందరగిరి అయ్యప్ప స్వామి దేవస్థానం నిర్వాహకులు కోరారు. కేరళ తాంత్రికలచే పడిపూజ కార్యక్రమములు మరియు కేరళ వాయిద్యాలతో సాంప్రదాయ బద్ధంగా పడిపూజ మహోత్సవాలు జరుగుతాయన్నారు. అయ్యప్పలు, గురు స్వాములు, మరియు భక్తులు స్వామివారి పడిపూజ కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు సేకరించాలని వారు కోరారు,13.11.22 వ తేదీ ఆదివారం సాయంత్రం 6.00 గంటలకు ఆలయ శుద్ధి,7.00 గంటలకు ధ్వజారోహణం,7:30 గంటలకు దుర్గా పూజ జరుగునున్నట్లు పేర్కొన్నారు. 14.11.22 వ తేది సోమవారం ఉదయం 5.00 గంటలకు గణపతి హోమం, 7.00 గంటలకు పాలాభిషేకం, 8:30 గంటలకు 25 కలశ అభిషేకం, 10.00 గంటలకు పంచామృత అభిషేకం, మధ్యాహ్నం 12.00 గంటలకు నైవేద్యం, తీర్థ ప్రసాదం, సాయంత్రం 5.00 గంటలకు దీప హారతి, సాయంత్రం 5.50 గంటలకు పుష్పాభిషేకం, సాయంత్రం 6:30 గంటలకు పడిపూజ, రాత్రి 10.00 గంటలకు ప్రసాద వినియోగం జరుగుతుందన్నారు. అయ్యప్ప స్వామి భక్తులు విశేషంగా పాల్గొని ఈ కార్యక్రమాలను జయప్రదం చేయవలసిందిగా ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు కోరారు. స్వామివారి దర్శనానికి విచ్చేయు భక్తులు తప్పనిసరిగా కోవిడ్-19 జాగ్రత్తలు పాటిస్తూ తప్పనిసరిగా మాస్క్ ధరించాలని సూచించారు.

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలే తగిన గుణపాఠం చెప్తారు

విశాలాంధ్ర-కోట: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలకు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ చింతామోహన్ పేర్కొన్నారు కోటలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద గురువారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో దుగరాజపట్నం వద్ద ఓడరేవు ఏర్పాటు కొరకు పార్లమెంట్లో చట్టం చేయించడం తో పాటు 32మంది మంత్రులను ఒప్పించడం జరిగింది అన్నారు.అటువంటి గొప్ప ప్రాజెక్టును ఈ ప్రభుత్వాలు ముందుకు కొనసాగించి ఉంటే ఈప్రాంతంతో పాటు రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెంది నిరుద్యోగ సమస్య తీరేది అన్నారు దళితుల చేత ఓట్లు వేయించుకొని వారికి తీరని ద్రోహం చేశారని వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని విమర్శించారు బిజెపి ప్రభుత్వం దేశంలోని అన్ని వర్గాల ప్రజలను మతాలు ప్రాంతాలు అంటూ విభజించేందుకు కుట్ర చేస్తుందని,ప్రజలందరినీ ఒకే తాటిపైకి తీసుకురావాలని ఉద్దేశంతో రాహుల్ గాంధీ జోడోయాత్ర చేపట్టడం జరిగిందని,ఇప్పటికే1650 కిలోమీటర్లు పూర్తయిందని ఎక్కడ చూసిన ప్రజల బ్రహ్మారథం పడుతున్నారని 2024లో జరిగే ఎన్నికల్లో రాష్ట్రంలో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం తధ్యమన్నారు.ఈ కార్యక్రమంలో పలువు కార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్యప్రభ చంద్రప్రభ ఆదిదంపతుల విహారం...

- అంగరంగ వైభవంగా ముక్కోటి ఉత్సవాలు

చంద్రగిరి - విశాలాంధ్ర : సూర్య ప్రభ ,చంద్రప్రభ ఆదిదంపతుల విహారిస్తూ భక్తులకు కనువిందు చేశారు. రుద్రా పాదాల ముక్కోటి ఉత్సవాలు ఆలయ ధర్మకర్త మొగిలి రఘురామిరెడ్డి అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. గురువారం ఉదయం శ్రీ ఆనంద వల్లి సమేత అగస్త్యేశ్వర స్వామివారికి సుగంధ ద్రవ్యాలు, పంచామృతాలతో అభిషేకం గావించి, అనంతరం భక్తులను దర్శనానికి అను మతిం చారు. ఉదయం 8 గంటలకు శ్రీ ఆనందవల్లి సమేత అగస్త్వేశ్వర స్వామి ఉత్సవం మూర్తులను సూర్యప్రభ వాహనంపై విశేష అలంకరణ భావించి భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం 7 గంటలకు స్వామిని చంద్రప్రభ వాహనంపై వివిధ రకాల పుష్పాలతో అలంకరించి, మాడ వీధుల్లో ఆనందవల్లి సమేత అగస్త్యేశ్వర స్వామి విహరిస్తూ భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ప్రధాన అర్చకులు సుబ్రహ్మణ్యస్వామి రుద్రా పాదాల ముక్కోటి ఆనందవల్లి సమేత అగస్త్యేశ్వర స్వామి ఉత్సవాలు శాస్త్రోక్తంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ప్రసాద్, సత్యనారాయణ రెడ్డి, తిరుమలరెడ్డి, తేజోవతి, గ్రామస్తులు పాల్గొన్నారు.

డెకైట్ కేసులో 12 మంది ముద్దాయి అరెస్ట్

- 32 లక్షలు నగదు, మారనాయిదాలు స్వాధీనం

విశాలాంధ్ర - తిరుపతి క్రైమ్: ఈనెల మూడో తేదీ 150 బైపాస్ రోడ్‌లో సినీ పక్కిలో జరిగిన డేకైట్ కేసులను ఎంఆర్ పల్లి పోలీసులు ఛేదించి 12 మంది నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. స్థానిక ఎంఆర్ పల్లి పోలీస్ స్టేషన్ లో ఎస్పి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం తూర్పు గూడెంకు చెందిన కే.శంకర్ ను చిత్తూరు జిల్లా శాంతిపురం కు చెందిన వెంకటాద్రి మరికొందరు కలిసి 35 లక్షల రూపాయలు ఇస్తే అంతకు రెండింతలు 70 లక్షల రూపాయలు మీ అకౌంట్ కు జమ్ చేస్తామని చెప్పి గోవిందస్వామి, మంజుల, నాగమణి, లక్ష్మి, నాగరాజు ల ద్వారా నమ్మబలికి డబ్బులు తీసుకొని రావాల్సిందిగా చెప్పారు. ఈనెల మూడో తేదీన తిరుపతి 150 బైపాస్ రోడ్డు మోతీ మహల్ ద్వారకా హోటల్ వద్దకు రమ్మని చెప్పారు. బాధితుడు స్కోడా నలుపు రంగు కారు టీఎస్ 10ఈ.ఎన్ 5761 కారులో తిరుపతికి చేరుకున్నాడు అప్పటికే అక్కడ కాపు కాసుకునున్న ముద్దాయిలు కేఏ 08 ఏం 5276 కారులో వచ్చి బాధితుడు మొహంపై కారం చెల్లి కత్తిలతో బెదిరించి డబ్బులు బ్యాగు తీసుకుని పరారయ్యారు. దీంతో బాధితుడు ఎంఆర్ పల్లి పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు కేసు నమోదు చేసి నిందితులపై నిఘా ఉంచారు. గురువారం మధ్యాహ్నం చంద్రగిరి కోట సమీపంలో నిందితులు ఉన్నట్లు తెలుసుకొని పోలీసులు అక్కడ చేరుకొని చాకచకంగా వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 31,72,000 నగదు, రెండు కార్లు, తుపాకి, ఐదు బుల్లెట్లు, నాలుగు మొబైల్ ఫోన్స్, రెండు కత్తులు స్వాధీనం చేసుకున్నామని ఎస్పీ తెలిపారు. ఈ మేరకు నిందితులను రిమాండ్ కి తరలిస్తున్నామని తెలిపారు. నిందితులను అరెస్ట్ చేసి సొత్తును స్వాధీనం చేసుకున్న పోలీసు అధికారి సిబ్బందిని ఆయన అభినందించారు. ఈ సమావేశంలో ఎఎస్పీ విమల కుమారి, డీఎస్పీ నర్సప్ప, సిఐలు ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

సీఎన్జీ సెగ్మెంటులోకి టయోటా కిర్లోస్కర్ మోటార్

విశాలాంధ్ర - తిరుపతి : తన కస్టమర్ ఫస్ట్ ఫిలాసఫీకి అనుగుణంగా , టయోటా కిర్లోస్కర్ మోటార్ (టీకేఎం) సీఎన్జీ సెగ్మెంట్లోకి ప్రవేశించినట్టు టీకేఎం సేల్స్ , స్ట్రాటజిక్ మార్కెటింగ్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ అతుల్ సూద్ తెలిపారు. తద్వారా టయోటా గ్లాంజాస్ , అర్బన్ క్రూయిజర్ హైరైడర్ మోడల్ లైనప్ రెండింటిలోనూ వినియోగదారులు ఎంచుకోవడానికి మరిన్ని మోడళ్లను అందిస్తుం దన్నారు. కస్టమర్లు ఎంచుకోవడానికి ఎకో ఫ్రెండ్లీ , చౌకైన ఆప్షన్లను అందిస్తుందని, టయోటా ఎప్పుడూ కస్టమర్ల ఆకాంక్షలపై స్పష్టమైన దృష్టి సారిస్తుందన్నారు. తాము అత్యంత డిమాండ్ ఉన్న రెండు మోడళ్ల టయోటా గ్లాంజా , అర్బన్ క్రూయిజర్ హైరైడర్ కోసం సీఎన్జీ వేరియంట్లలో డ్రైవింగ్ అందిస్తున్నామని చెప్పారు.

శ్రీ బోయకొండ గంగమ్మ హుండీ లెక్కింపు

విశాలాంధ్ర- చౌడేపల్లి : శ్రీ బోయకొండ గంగమ్మ దేవస్థానములో నేడు అనగా 10-11-2022న జరిగిన హుండీ లెక్కింపు నందు దేవస్థాన ఆదాయం 52 రోజులకు గాను నగదు రూపంలో రూ. 62,03,493.00, బంగారు 497 గ్రాములు, వెండి 932 గ్రాములు మరియు , శ్రీ రణభేరి గంగమ్మ దేవస్థానము ఆదాయం రూ. 57,165.00 వచ్చినవి. హుండీ కౌంటింగ్ ఆలయ చైర్మన్ మిద్దిటి శంకర్ నారాయణ గారు మరియు కార్యనిర్వాహణాధికారి చంద్రమౌళి గార్ల ఆధ్వర్యంలో జరిగినది. మరియు సభ్యులు పూర్ణిమ రాయల్ మోహన్, శ్రావణి భాను ప్రకాష్, ఆలయ ప్రధాన అర్చకులు గంగి రెడ్డి గారు (ఎక్స్ అఫీషియో మెంబర్), మదనపల్లి ఇన్స్పెక్టర్ శశి కుమార్ గారు, చౌడేపల్లి పోలీస్ సిబ్బంది, చౌడేపల్లి గ్రామీణ బ్యాంకు వారు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

బెట్టింగులకు పాలు పడితే కఠిన చర్యలు తప్పవు

- జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి క్రైమ్ : వరల్డ్ కప్ టి20 క్రికెట్ మ్యాచ్ లను ఆసరాగా చేసుకుని అమాయక ప్రజలను యువకులను టార్గెట్ చేసి డబ్బును సంపాదించుకోవచ్చు అని ఆశలు రేకెత్తిచ్చేలా క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి హెచ్చరించారు. తిరుపతి నగరం తో పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ క్రికెట్ బెట్టింగ్లను కూకటి వేలుతో పీకేయదానికి జిల్లా పోలీస్ యంత్రాంగం సిద్ధమైం దన్నారు. క్రికెట్ బెట్టింగ్లకు పాల్పడే వారిపై నిరంతరం నిఘా ఏర్పాటు చేసి జిల్లా పోలీసు ఉన్నత అధికారుల పర్యవేక్షణలో బెట్టింగ్ రాయిలు భరతం పడతామని చర్చరించారు. బెట్టింగులకు పాల్పడేవారు ఎంతటి వారైనా వదిలి పెట్టేప్రసక్తిలేదనితెలిపారు.ఆంధ్రప్రదేశ్‌జూద చట్టం ప్రకారం కేసులు నమోదు చేయడంకాక కఠినచర్యలుతీసుకోవడంజరుగుతుందని అవసరం మేరకు సస్పెక్టెడ్ షీట్స్ ఓపెన్ చేస్తామన్నారు.యువత బెట్టిన్లకు పాల్పడుతూ కేసుల్లో ఇరుక్కుని జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు.

నిత్యవసర సరుకు పంపిణీలో చేతివాటం చూపిస్తే కఠిన చర్యలు తప్పవు

విశాలాంధ్ర- కార్వేటినగరం: ప్రభుత్వం నిరు పేదలకు అందించే నిత్యవసర సరుకుల పంపిణీలో సిబ్బంది చేతి చూపిస్తే కఠిన చర్యలు తప్పవని మండల తహసీల్దార్ ఆమర్నాథ్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ నుంచి అందిన సమాచారం మేరకు సోసైటీలో సరుకుల పంపిణీ వివరాలను పరిశీలించారు. అనంతరం తహసీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వం నిరు పేదలకు అందించే రేషన్ బియ్యంతో పాటు కందిపప్పు, చెక్కెర పంపిణీ చేస్తున్నారని, అయితే ముస్లిం కాలనీలో మూడు నెలలుగా కందిపప్పు చెక్కర అందడం లేదని స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్కు అందిన పిర్యాదు మేరకు కలెక్టర్ ఆదేశాల మేరకు సొసైటీలో నిత్యవసర సరుకుల పంపిణీ రిజిస్టర్ను పరిశీలించడం జరిగిందినారు. అయితే సోసైటీ కార్యాలయం నుంచి అన్ని రకాలైన సరుకులను తీసుకెళ్లినట్లు రిజిస్టర్లో నమోదు చేశారు. కానీ లబ్దిదారులకు అందించిన రేషన్ బియ్యం పంపిణీ చేసే కార్మికులు చేతి వాటం చూపినట్లు తెలుస్తోందన్నారు. విచారణ అనంతరం అవకతవకలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆదే విధంగా గ్రామాల్లో డీలర్లు కొందరు బియ్యం, చెక్కరకు మాత్రమే నగదు చెల్లించి కంది పప్పుకు నగదు చెల్లించకుండా కందిపప్పు సరఫరా లేదని లబ్దిదారులకు ఆబద్ధాలు చెబుతున్నారని, అలాంటి వారిపై రాత పూర్వకంగా ఫిర్యాధులు అందితే, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వం అందించే నిత్యవసర సరుకులు లబ్దిదారులకు తప్పనిసరిగా చేర వేయాలని ఆదేశించారు. అలాగే స్థానిక విఆర్వోలు కూడా నిత్యవసర సరుకుల పంపిణీ పై ప్రత్యేక దృష్టి సారించి లబ్దిదారులకు అందేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది పలుగురు పాల్గొన్నారు.

కొర్లగుంట రోడ్ విస్తరణ పనులు వేగవంతం చేయాలి

- కమిషనర్ అనుపమ అంజలి

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి నగరంలో కొర్లగుంట ప్రధాన రోడ్డు విస్తరణ పనులను వేగవంతం చేయాలని తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అనుపమ అంజలి అన్నారు. కొర్లగుంట రోడ్ విస్త రణ కోసం జరుగుతున్న పనులను గురువారం సాయంత్రం కమిషనర్ అనుపమ అంజలి, కార్పొరేటర్ అమరనాథ్ రెడ్డి, అదనపు కమిషనర్ సునీత, సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్ తో కలిసి పరిశీలించి తగు సూచనలు జారీ చేసారు. ఇంకా పెండింగులో వున్న మరో 29 ఇండ్లను తొలగిస్తే రహదారి విస్తరణకు మార్గం సులువవుతుందని చెబుతూ, టిడిఆర్ బాండ్లను వెంటనే మంజూరు చేసి అనుకున్న సమయం లోపు రోడ్డును విస్తరించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఇప్పటికే విస్తరణ రోడ్డుకు అవసరమైన మురికి కాలువలు నిర్మించేందుకు జరుగుతున్న పనులు పూర్తి కావస్తున్నాయని, వీలైనంత త్వరగా మిగిలిన పనులను పూర్తి చేసేలా అధికారులు పనులను పర్యవేక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ అనుపమ అంజలితో బాటు కార్పొరేటర్ అమరనాథ్ రెడ్డి, అదనపు కమిషనర్ సునీత, ఎస్.ఈ మోహన్, ఎంఈ చంద్రశేఖర్, డిఈ సంజయ్ కుమార్, అసిస్టెంట్ సిటీ ప్లానర్లు షణ్ముగం, బాలసుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి పోలీసులకు హైకోర్టు షాక్

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు దుర్వినియోగం చేస్తున్నారంటూ మందలింపు

రెండు కేసుల్లోనూ టీడీపీ నేతలకు బెయిలు మంజూరు



విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పోలీసులకు హైకోర్టు షాక్ ఇచ్చింది. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసును ఇష్ట ప్రకారం దుర్వినియోగం చేస్తున్నారంటూ పోలీసులను న్యాయమూర్తి మందలిం చారు. రెండు వేర్వేరు కేసుల్లో నిందితులుగా చేర్చిన వారికి 41ఏ నోటీసులు ఇవ్వాలని పోలీసులను ఆదేశించింది. తెలుగుదేశం నేతలపై నమోదు చేసిన రెండు కేసులకూ రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం గురువారం బెయిలు మంజూరు చేసింది. ఇందుకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి. శ్రీకాళహస్తి పట్టణం ఎన్టీఆర్ నగర్ ప్రాంతంలో నివాసం ఉండే చిర్రి లలితమ్మ, ఠాగూర్ దంపతుల కుమార్తె చిర్రి చంద్రిత అనే 16ఏళ్ల బాలికను... శ్రీకాళహస్తి మండలం రామాపురంలో సచివాలయ వలంటీరుగా పని చేసే గద్దె చిన్న బత్తెయ్య కుమారుడు గద్దె చంద్రశేఖర్ అనే వివాహితుడు ఈ ఏడాది జనవరి 10న దొరవారిసత్రం మండలం మైలాంగం అనే గ్రామం నుంచి తీసుకెళ్లాడు. చంద్రశేఖర్ కు ఇది వరకే వివాహమైంది. భార్యతో పాటు కుమారుడు ఉన్నాడు. అయితే ప్రేమ పేరుతో చంద్రితకు మాయ మాటలు చెప్పి చంద్రశేఖర్ తీసుకెళ్లాడని దొరవారిసత్రం పోలీసు స్టేషన్ లో బాధితులు జనవరిలోనే ఫిర్యాదు చేశారు. చంద్రిత కోసం బంధువులు కూడా వెతికారు. అయినా వారి ఆచూకీ లభ్యం కాలేదు. పోలీసులు కూడా ఈ కేసుపై పెద్దగా దృష్టి సారించలేదు. నామమాత్రంగా కేసు నమోదు చేసి మిన్నకుండి పోయారు. ఇదిలా ఉండగా గత నెల 20న కేవీబీపురం మండలం కోవనూరు సమీపంలోని తెలుగుగంగ కాలువలో ఓ యువతి మృతదేహం బయట పడింది. అప్పటికే ఆ శవం ఉబ్బి పోయి గుర్తు పట్టలేని స్థితిలో ఉంది. ఈ విషయాన్ని పోలీసులు శ్రీకాళహస్తిలోని చంద్రిత తల్లిదండ్రులకు తెలుపగా... మృతదేహంపై ఉన్న పుట్టు మచ్చలను బట్టి ఇది తమ కుమార్తెదేనని చెప్పారు. అయితే వైద్యులు అందుకు అంగీకరించలేదు. శవం ఉబ్బి పోయినందున పుట్టు మచ్చలు గుర్తు పట్టలేమని... డీఎన్ఏ పరీక్ష తరువాత శవం అప్పగిస్తామని చెప్పారు. ఇదిలా ఉండగానే గత నెల 22వ తేదీన ఏర్పేడు మండలం అంజిమేడు సమీపంలోని బండమాను వాగులో ఓ యువకుని మృతదేహం లభించింది. ఇది చంద్రితను తీసుకెళ్లిన రామాపురంకు చెందిన వలంటీరు చంద్రశేఖర్ దేనని వారి కుటుంబీకులు చెప్పారు. చంద్రశేఖర్ ను చంద్రిత కుటుంబీకులు హత్య చేసి వాగులో పడేశారని ఆయన బంధువులు ఆరోపించారు. ఈ నేపథ్యంలో చంద్రిత తల్లిదండ్రులను ఏర్పేడు పోలీసులు పిలిపించి విచారించారు. ఆ తరువాత వదలి పెట్టారు. మరోవైపు చంద్రితను చంద్రశేఖర్ చంపి తెలుగుగంగ కాలువలో పడేశారని ఆరోపిస్తూ ఆందోళనకు దిగారు. తమ సమస్యను శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి వద్దకు తీసుకెళ్లారు. ఆయన పట్టీపట్టనట్లు వ్యవహరించడంతో చంద్రిత తల్లిదండ్రులు టీడీపీ, జనసేన నేతలను ఆశ్రయించారు. ఈ రెండు పార్టీల నేతలు కలసిగత నెల 26వ తేదీన అంబేడ్కర్ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. ఆ తరువాత పోలీసులకు కూడా ఫిర్యాదు చేశారు. అప్పటి నుంచి ఈ వివాదం జఠిలమైంది. చంద్రిత కుటుంబ సభ్యులకు అండగా టీడీపీ నేతలు నిలబడ్డారు. వారికి న్యాయం చేయాలని వరుసగా ఆందోళనలు చేయడంతో పాటు పత్రికా ప్రకటనలు ఇచ్చారు. దీంతో ఇది రాష్ట్ర సమస్యగా మారింది. ఇదిలా ఉండగా గత నెల 30వ తేదీ ఆదివారం సాయంత్రం అదృశ్యమైన చంద్రశేఖర్, చంద్రిత సెల్ఫీ వీడియో తీసి తాము బతికే ఉన్నట్లు సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేశా రు. ఆ వీడియోలో చంద్రశేఖర్ టీడీపీ, జనసేన నేతలపై బూతులు మాట్లాడారు. అధికార పార్టీ నేతలకు అనుకూలంగా మాట్లాడారు. ఈ మరుదినం అనగా గత నెల 31వ తేదీన చంద్రశేఖర్‌కు అనుకూలంగా... టీడీపీ నేత బొజ్జల సుధీర్ రెడ్డిని దూషిస్తూ... హెచ్చరి స్తూ దళిత సంఘం పేరుతో అధికార పార్టీ నేతల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. బొజ్జల సుధీర్ రెడ్డిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండు చేశారు. వారు డిమాండు చేసినట్లుగా బొజ్జల సుధీర్ రెడ్డిపై పోలీసులు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయక పోయినా... టీడీపీలో కీలకంగా ఉన్న 12మందిపై ఈ నెల 2వ తేదీ కేసు నమోదు చేయించడంలో సఫలీకృతులయ్యారు. ఈ కేసులో బాధితులైన చంద్రిత తల్లిదండ్రులను కూడా చేర్చారు. పోలీసుల తీరు చూసి శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రజలు ముక్కున వేలేసుకున్నారు. బాధితులకు న్యాయం చేయకుండా... బాలిక చంద్రిత ఎక్కడ ఉందో వెతకకుండా... బాధితులు, వారికి అండగా నిలబడిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టడం ఎంతవరకు న్యాయ మని ప్రజల్లో చర్చ మొదలైంది. ఇదిలా ఉండగానే ఆ మరుదినం అనగా ఈ నెల 3వ తేదీన శ్రీకాళహస్తి 1వ పట్టణ పోలీసులు రమేష్ అనే కానిస్టేబుల్ ఫిర్యాదు ఆధారంగా తమ విధులకు ఆటంకం కలిగిం చారంటూ 25మంది తెలుగుదేశం పార్టీ నేతలపై కేసు నమోదు చేశా రు. ఈ రెండు కేసుల నేపథ్యంలో 39మంది అజ్ఞాతంలోకి వెళ్లారు. తమ పార్టీ నేతలను ఎలాగైనా కేసుల నుంచి రక్షించు కోవడానికి టీడీపీ నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. పోలీసులు నమోదు చేసిన రెండు కేసూలూ అక్రమమేనని... ఈ కేసుల నుంచి వారికి విముక్తి కలిగించాలని టీడీపీ నేతల తరపున న్యాయవాదులు వాదించారు. వీరి వాదనను పరిగణనలోకి రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం వారు టీడీపీ నేతలకు బెయిలు మంజూరు చేసింది. శ్రీకాళహస్తి పోలీసుల తీరును తప్పు బట్టింది. ఈ రెండు కేసుల్లో టీడీపీ నేతలను అరెస్టు చేయకూడదని... వారికి 41ఏ నోటీసులు జారీ చేయాలని ఆదేశించింది. హైకోర్టు నిర్ణయంపట్లటీడీపీ నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

విశాలాంధ్ర చిత్తూరు జిల్లా

నవరత్నాలు పేదలకు వరాలు: డిప్యూటీ సీఎం

విశాలాంధ్ర -వెదురుకుప్పం: ప్రభుత్వం అమలుపరుస్తున్న నవరత్నాలు పేద ప్రజలకు వరాలు అని డిప్యూటీ సీఎం నారాయణస్వామి అన్నారు.గురువారం యనమల మంద దళితవాడలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అండగా నిలిచాయన్నారు. ఏ గ్రామంలో ఏ తలుపు తట్టిన జగనన్న మాటే చెబుతున్నారని వ్యాఖ్యానించారు.అంతకు ముందుగా చిత్తూరు నుంచి తిరు పతి వయా అల్లమడుగు,మాకమంబాపురం, దిగువపల్లాలు, మంగుంట మీదుగా ఆర్టీసీ బస్సు సర్వీసు ప్రారంభించారు.గడపగడప కార్యక్రమంలో సమస్యలు గుర్తించి ఒక్కో సచివాలయంకు 20 లక్షలు రూపాయలు కేటాయించి సమస్యలు పరిష్కారం చూపుతామన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు ఎంపీ రెడ్డప్ప ,ఆర్టీసీ వైస్ చైర్మన్ విజయానంద రెడ్డి, జడ్పీ చైర్పర్సన్ వాసు ,జడ్పిటిసి సభ్యులు సుకుమార్, ఎంపీపీ నాగరాణి, సర్పంచ్ భారతి ,నాయకులు హేమ సుందర్ రెడ్డి, పద్మనాభరెడ్డి, రామయ్య ,మెలిపాటి పురుషోత్తం, స్థానిక ఎంపీడీవో సుధాకర్ రావు, తాసిల్దార్ పుల్లారెడ్డి, ఏపీవో ఇందు, ఏపీఎం కవిత, పంచాయతీ కార్యదర్శి ఇందు తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటుచేయాలి :ఏఐటియుసి

విశాలాంధ్ర - చిత్తూరు: ఆటో డ్రైవర్లకు ప్రభుత్వం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి ఏఐటీయూసీ డిమాండ్ చేసింది. ఆంధ్ర ప్రదేశ్ ఆటో డ్రైవర్ల రాష్ట్ర సంఘం పిలుపుమేరకు చిత్తూరు మహాత్మా గాంధీ విగ్రహం వద్ద చిత్తూరు ఆటో యూనియన్ ఏఐటీయూసీ నాయకత్వంలో నిరసన జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి చిత్తూరు ఆటో డ్రైవర్ యూనియన్ ఏఐటీయూసీ నగర కార్యదర్శి సత్యమూర్తి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అసంఘటిత రంగ కార్మికులైన భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం బాగున్నా నిర్మాణ కార్మిక సంఘ సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసిందని తద్వారా భవన నిర్మాణ కార్మికుల సంక్షేమలను అమలు చేస్తున్నదని గత 20 సంవత్సరాలుగా ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డుని ఏర్పాటు చేయాలని ఎన్నో విజ్ఞప్తులు చేసిన ఫలితం లేదన్నారు ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని పాడైన రోడ్లను మరమ్మత్తు చేయాలని ఈ చలానాను రద్దు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐనగరకార్యదర్శిగోపీనాథ్,మని,దాసరిచంద్ర,రఘు, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

ఆహార పదార్థాల నాణ్యతపై అవగాహన అవసరం

- ఉపకులపతి ఆచార్య రాజారెడ్డి

విశాలాంధ్ర తిరుపతి ఎస్వీయూ: ఆహార పదార్థాలు, నీరు నాణ్యతపై ప్రజలకు అవగాహన అవసరమని శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె. రాజారెడ్డి పేర్కొన్నారు. వర్సిటీలోని హోమ్ సైన్స్ అండ్ ఫుడ్ టెక్నాలజీ, డెక్కన్ ఎడ్యుకేషన్ సొసైటీ సంయుక్తంగా నిర్వహిస్తున్న రెండు రోజుల కార్యశాల ప్రారంభోత్సవ కార్యక్రమం గురువారం సెనేట్ హాలులో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉపకులపతి ఆచార్య రాజారెడ్డి మాట్లాడుతూ పెరుగుతున్న ఆధునికత ఆహార ఉత్పత్తులు, వాటి వినియోగం, నీటి కాలుష్యం, నీటి స్వచ్ఛతపై అధిక ప్రభావం చూపుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరు తీసుకుని ఆహార పదార్థాలు, నీరు తదితర అంశాలపై అవగాహన పెంపొందించుకుని ముందుకు సాగాలని సూచించారు. ప్రజలు నాణ్యతపై శ్రద్ధ వహించి జీవన ప్రమాణం పెంచుకునే దిశగా అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. రెక్టార్ ఆచార్య వి. శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ మనం తినే ఆహారంలో నేడు ప్రవేశిస్తున్న పాశ్చాత్య విధానాలకు కాస్త పరిమితులు విధించుకొని భారతీయ సంప్రదాయ ఆహారపు అలవాట్లవైపు పయనించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్వీయూ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎం. శ్రీనివాసులు రెడ్డి, కార్యశాల కన్వీనర్ డాక్టర్ సుచరిత, అధ్యాపకులు ఆచార్య అనూరాధ, డాక్టర్ మంజుల, డెక్కన్ ఎడ్యుకేషన్ సొసైటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారమే గడపగడపకు మన ప్రభుత్వం ధ్యేయం

- వైకాపా ప్రజాప్రతినిధులు, నాయకులు స్పష్టం

విశాలాంధ్ర -చౌడేపల్లె : ప్రజాసమస్యల పరిష్కారమే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని వైకాపా ప్రజాప్రతినిధులు,నాయకులు వెల్లడించారు.పుంగనూరు నియోజకవర్గం,చౌడేపల్లి మండలంలో మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి,వైయస్ఆర్సీపీ కార్యదర్శి పెద్దిరెడ్డి సూచన మేరకు 9వ రోజైన గురువారం చౌడేపల్లి మండలంలోని,దిగువపల్లి పంచాయితీ పరిధిలోని బుగ్గటి వారి పల్లి,మాదం వారి పల్లి,మోట్లపల్లి, యానాదిఇల్లు, గుట్ట కింద చెరువు,గాజులు వారిపల్లి,కొల్లంపల్లి,సింగిరి వారి పల్లి,మెట్టపల్లి, అప్పినేపల్లి, దిగువపల్లి తదితర గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఇందులో భాగంగా మూడేళ్ల పాలనలో ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను గడపగడపకు వెళ్లి ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్ పరిపాలన సాగిస్తున్నారన్నారు. దీంతో ప్రజా సమస్యలను సులభంగా పరిష్కరించడానికి మార్గం సుగమమైందన్నారు.ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి గ్రామ,వార్డు సచివాలయ వ్యవస్థ,వాలంటీర్ వ్యవస్థను ప్రవేశపెట్టారన్నారు. ఈ వ్యవస్థల ద్వారా సంక్షేమ పథకాలకు అర్హులను గుర్తించి సకాలంలో వారికి లబ్ధి చేకూర్చడం జరుగుతోందన్నారు. ఈ సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి పిఏ శ్రీమునితుకారాం,జడ్పిటిసి సభ్యులు ఎన్.దామోదర్ రాజు, మాజీ ఎంపీపీ రుక్మిణమ్మ,వైస్ ఎంపీపీ నరసింహ యాదవ్,పాల ఏకిరి సంఘం స్టేట్ డైరెక్టర్ లడ్డు రమణ,సర్పంచి సోని,వెంకట రెడ్డి,ఎంపీటీసీ గంగులమ్మ,గంగిరెడ్డి,ఎంపీటీసీ శ్రీరాములు, లక్ష్మీ ప్రసన్న, సర్పంచులు,ఓబుల్ రెడ్డి, శంషీర్ బాషా,మాజీ సర్పంచి, చిన్నప్ప,మాజీ ఎంపీటీసీ ఆనంద్,బోయకొండమాజీమెంబర్‌వెంకటరెడ్డి,నాయకులుమల్లేశ్వర్‌రెడ్డి,రవి,ప్రభాకర్‌రెడ్డి,చంద్ర,రఘునాథ్,గంగిరెడ్డి,పతి,సద్దాం,నరసింహులు,డిష్‌సూరి,కృష్ణారెడ్డి,మండలఅధికారులు,సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు,వైఎస్ఆర్సిపి,నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొనడంజరిగింది.

ఘనంగా టిప్పు సుల్తాన్ (ర. అ) జయంతోత్సవాలు

విశాలాంధ్ర - వి.కోట : బ్రిటిష్ ఆంగ్లేయుల సింహస్వప్నం మైసూరు పులి బ్రిటీషర్లను భారతదేశం నుండి తరిమికొట్టి బ్రిటిష్ విముక్త దేశం చేయాలన్న ఆశయంతో మొట్ట మొదటి భారత స్వాతంత్ర్య పోరాటాలు చేసిన టిప్పు సుల్తాన్ (ర. అ) 271వ జయంతిని పురస్కరించుకుని స్థానిక టిప్పూ సుల్తాన్ యూత్ ఆధ్వర్యంలో టిప్పూ సర్కిల్ లో జయంతోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిప్పూ సుల్తాన్(ర. అ) యూత్ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సభలో కర్నాటక రాష్ట్రం కే. జి. ఎఫ్ కు చెందిన ముఫ్తీ అహ్మద్ సాహెబ్ టిప్పూ సుల్తాన్(ర. అ) చరిత్ర ను వివరిస్తూ ఆయన భారత దేశం నుండి బ్రిటీష్ వాళ్లను తరిమికొట్టేందుకు ఆంగ్లేయులపై పోరాడిన మొదటివీరుడుగా పేర్కొన్నారు. అనంతరం సుమారు వెయ్యి మంది కి అన్నదానం చేశారు. కార్యక్రమంలో మండల వైస్ ఎంపిపి డా, తమీం ఖాన్, వి. కోట పంచాయతీ ఉప సర్పంచ్ ఎస్. ఎ. అక్మల్, టిప్పూ సుల్తాన్ యూత్ సభ్యులు సాదత్, ఆరిఫ్,గౌస్ పీర్, ఖాదర్, లాల్, బాషా, నయీం, మోహిబ్, అహ్మద్, అయాజ్, ఫిరోజ్, సిద్దిఖ్, తదితరులు పాల్గొన్నారు.

వాటర్ షెడ్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర పులిచెర్ల-కల్లూరు: వాటర్ షెడ్ పథకాన్ని సద్వినియోగం చేసుకునే విధంగా గ్రామాలలో రైతులు కూలీలను చైతన్య పరచాలని ఏపీ డి ఉమా వాణి అన్నారు. పులిచెర్ల మం దలం కల్లూరు గ్రామ సచివాలయంలో గురువారం వాటర్ షెడ్ పథకం అమలుపై సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు .ఈ సమావేశంలో మాట్లాడుతూ వాటర్ షెడ్ పథకంలో అమలవుతున్న ఫారం ఫండ్స్, అవెన్యూ ప్లాంటేషన్, భూముల అభివృద్ధి, రైతులకు వ్యవసాయ పనిముట్లు తదితర వాటిని సమగ్రంగా వివరించాలని అన్నారు. పనులను తొందరగా గుర్తించి మొదలు పెట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో కార్యదర్శి యుగంధర్, వాటర్ షెడ్ సిబ్బంది తేజస్విని ,షబ్బీర్ భాష పాల్గొన్నారు.

ఉపాధితో గ్రామాలలో మౌలిక వసతుల కల్పన

విశాలాంధ్ర పులిచెర్ల-కల్లూరు: ఉపాధ హామీ పథకంతో గ్రామాలలో మౌలిక వసతులను కల్పించడం జరుగుతుందని ఎంపీపీ సురేంద్ర నాథ్ రెడ్డి అన్నారు. పులిచెర్ల మండలం ఎర్ర పాపి రెడ్డి గారి పల్లె, దేవళంపేట, 106 రామిరెడ్డి గారి పల్లె, పులిచెర్ల, రాజుల పల్లె ,రాయవారిపల్లె, బోడి రెడ్డి గారి పల్లె ,పోశం వారి పల్లె, కావేటి గారి వారి పల్లె పంచాయతీలలో గురువారం ఉపాధి సామాజిక తనిఖీ గ్రామసభ నిర్వహించారు. ఈ సభలో ఎంపీపీ మాట్లాడుతూ మండలం లో ఉపాధి హామీ పథకం ద్వారా రైతులు కూలీలకు ఆర్థిక భరోసా లభించే విధంగా పనులను మంజూరు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు సైదాన్ బీ, ఉషారాణి నరసింహులు, అనిత, రాణి ప్రభాకర్, కృష్ణయ్య, మునిరత్నం, నాగమ్మ కోదండ, సుజాత,ఏపీఓ షౌకత్ అలీ, ఈసి కృష్ణ, ఎఫ్. ఏ లు సుబ్రహ్మణ్యం, రాజగోపాల్, రైతులు ,కూలీలు పాల్గొన్నారు.

రికార్డులు తనిఖీ చేసిన ఆర్డీవో

విశాలాంధ్ర - పాలసముద్రం: మండలంలో తాసిల్దార్ కార్యాలయంలో గురువారం నాడు ఆర్డీవో సుజన ఆకస్మికంగా రికార్డులు తనిఖీ చేశారు ఇందులో భాగంగా పట్టాదారు పాసు బుక్కుల క్లైమ్‌లు జగనన్న కాలనీలో లు ఇచ్చిన పట్టాలను ఆమె పరిశీలించారు తర్వాత స్పందనలో వచ్చిన అర్జీలను తక్షణం పరిష్కరించాలని భూ సర్వేలో ఎటువంటి అవకతవకలు జరగకుండా సర్వే పూర్తి చేయాలన్నారు తర్వాత ఆమె తాసిల్దార్ కార్యాలయ ఆవరణలో చెట్లు నాటారు ప్రతి ఒక్కరూ చెట్లు నాటడం అలవాటు చేసుకోవాలన్నారు ప్రకృతిని కాపాడడం మన ధర్మం అని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ బాబు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

రోడ్డు విస్తరణలో రాజకీయాలు తగవు

- సీపీఐ జిల్లా కార్యదర్శి నాగరాజు

విశాలాంధ్ర - చిత్తూరు: చౌడేపల్లి రోడ్డు విస్తరణలో ప్రతిపక్ష పార్టీలకు ఒక విధంగా అధికార పార్టీ వారికి ఒక విధంగా ధ్వం సం చేయడాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్ .నాగరాజు తీవ్రంగా విమర్శించారు. ప్రజల సౌక ర్యం కోసం రోడ్లు విస్తరణ చేయడం సిపిఐ పార్టీకి వ్యతిరేకం కాదని, కానీ రోడ్డు విస్తరణలో ఎవరికైతే నష్టం జరుగుతుందో వారిని కూర్చోబెట్టి చర్చించి ప్రభుత్వం తరపున నష్టపరిహారం మంజూరు చేసే విధంగా చేసి విస్తరణ చేసుకుంటే మంచిదనే అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు అలా కాకుండా ప్రతిపక్ష పార్టీకి సంబంధించిన షాపులను, ఇండ్లను దృష్టిలో ఉంచుకొని వారికి నష్టం జరిగే విధంగా చేయడం తగదన్నారు రోడ్డు విస్తరణలో అధికార పార్టీని, ప్రతిపక్ష పార్టీల ఆస్తుల ను సమానంగాచూడాలి తప్పఒకరికి ఒకవిధంగా మరొకరికి ఒకవిధంగా అధికారులు నడుచుకో వడం సరైన పద్ధతికాదన్నారు మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి జోక్యం చేసుకు నిసమస్యరాకుండా చూడాలని కోరారు. ఇప్పటికైనా మంత్రి పెద్దరెడ్డి రామచంద్రరెడ్డి జోక్యం చేసుకొని విస్తరణ పేరుతో షాపులుఇండ్లు కోల్పోయిన ప్రతి ఒక్కరికి ప్రభు త్వం తరపున నష్టపరిహారం చెల్లించి అధికార పార్టీని, ప్రతిపక్ష పార్టీల ఆస్తులను సమానంగా చూడాలని సిపిఐ విజ్ఞప్తి.

పార్టీ బలోపేతం కోసం పనిచేయండి : టిడిపి

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు గురువారం రోజున మండల పార్టీ బూత్ కమిటీలను నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి అధ్యక్షతన వేయడం జరిగింది ఈ సందర్భంగా చల్లా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు గ్రామ గ్రామాన పార్టీ నాయకులు కార్యకర్తలు సమన్వయం చేసుకొని బూత్ కమిటీలను నియమించడం జరిగిందని తెలిపారు ఈ కమిటీలు అంతా గ్రామాల్లో పార్టీ ప్రతిష్ట కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలని సూచించారు గ్రామాల్లో పార్టీ బలపడినప్పుడే రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి రావడం జరుగుతుందని తెలియజేశారు ఎలాంటి వర్గ విభేదాలు లేకుండా పార్టీని పరమ వాదిగా భావించి ప్రతి ఒక్కరు సైనికుల్లా పనిచేయాలని సూచించారు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించి ప్రభుత్వాన్ని ప్రజల్లో దోషిగా నిలబెట్టాలని కోరారు పార్టీ కోసం పని చేసే ప్రతి కార్యకర్తకు నా ప్రాణం ఉన్నంతవరకు అండగా ఉంటానని తెలియజేశారు గ్రామాల్లో నూతనంగా ఎన్నికైన బూత్ కమిటీ సభ్యులు మండలంలోని అన్ని గ్రామాల వారితో సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లాలని సూచించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు ముల్లంగి వెంకటరమణ రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షుడు ఆసూరి బాలాజీ రాష్ట్ర బీసీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి శ్రీకాంత్ మైనార్టీ నాయకులు సయ్యద్ సుహేల్ భాష రాజంపేట పార్లమెంట్ తెలుగు యువత నాయకులు సుబ్రమణ్యం రాజు మోహన్ నాయుడు టీఎన్ఎస్ఎఫ్ నాయకులు కా లవ గడ్డ మునీంద్ర ప్రేమ్ కుమార్ నాయుడు నాయకులు సివిరెడ్డి మాధవరెడ్డి ప్రసాద్ స్వామి హేమంత్ కుమార్ నూరుల్లా షామీర్ రామయ్య గాజుల రమణ తదితరులు పాల్గొన్నారు.

అటవీ భూముల జోలికొస్తే పిడియాక్ట్ నమోదుచేస్తాం

ఏనుగుల వల్ల నష్టపోయిన రైతన్నలను ఆదుకుంటాం

- అటవీ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ మధుసూదన్ రెడ్డి

విశాలాంధ్ర పుంగనూరు:-పట్టణంలోని అటవీ శాఖ కార్యాలయం నందు గురువారం సాయంత్రం రాష్ట్ర అటవీ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ వై మధుసూదన్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ పుంగనూరు నియోజకవర్గ పరిధిలో సోమల మండలంలో రైతుల పంటలను ఏనుగులు సంచారం చేసి నష్టపరిచినట్లు మా దృష్టికి రావడం జరిగిందన్నారు రాష్ట్ర మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదేశాలతో గురువారం రోజున పంట నష్టపోయిన రైతు పొలాల్లో పర్యటించడం జరిగిందని అనేక మంది రైతులు పంట నష్టపోయినట్లు గుర్తించడం జరిగిందన్నారు నష్టపోయిన 6రైతులు అందరికీ నష్టపరిహారం ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు ఆక్రమణకు గురైన అటవీ భూములను ఎంతటి వారైనా సరే స్వాధీనం చేసుకోవడం జరుగుతుందన్నారు అటవీ భూములను ఆక్రమిస్తే పీడీ యాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిసిఎఫ్ నాగేశ్వరరావు డి చైతన్య కుమార్ రెడ్డి ఎఫ్ ఆర్ ఓ బాలకృష్ణారెడ్డి అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్ వెంకట్ రెడ్డి యాదవ్ మున్సిపల్ కమిషనర్ నరసింహ ప్రసాద్ చైర్మన్ అలీమ్ భాష తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకంతో సమగ్ర గ్రామాభివృద్ధి సాధ్యం



విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు: ఉపాధి హామీ పథకంతో సమగ్ర గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని సర్పంచ్ ఉషా నర్సింహులు అన్నారు. పులిచెర్ల మండలం దేవళం పేట లో గురువారం సర్పంచ్ ఉషా నర్సింహులు అధ్యక్షతన ఉపాధి హామీ సామాజిక తనిఖీ గ్రామ సభలు నిర్వహించారు .ఈ గ్రామ సభలో సర్పంచ్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో పండ్ల తోటల పెంపకం నీటి నిల్వ కుంటలు కు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని రైతులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం డిఆర్ పి లు పంచాయతీ పరిధిలో జరిగిన పనులపై చేపట్టిన సామాజిక తనిఖీ నివేదికలను చదివి వినిపించారు. ఈ గ్రామ సభలలో కార్యదర్శి రేణుక ,ఎఫ్ ఏ రాజగోపాల్, డిజిటల్ అసిస్టెంట్ లోకేష్, వెల్ఫేర్ అసిస్టెంట్ అప్సర్,ఇంజనీరింగ్ అసిస్టెంట్ శశికుమార్, రైతులు, కూలీలు పాల్గొన్నారు.

కల్లూరులో ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర - పులిచెర్ల-కల్లూరు: పులిచెర్ల మండలం కల్లూరు లో గురువారం పీలేరు భాస్కర్ నేత్రాలయ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 58 మందిని పరీక్షించారు. కంటి వ్యాధులు నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్ర మంలో సర్పంచ్ ఎస్. ఏ షుకూర్, ఎంపిటిసి రెడ్డి అహ్మద్, కార్యదర్శి యుగంధర్, వైసిపి నాయకులు సాజిద్,షకీల్,ఆరీఫ్, నిసార్, సచివా లయ సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.

ఏఐటియుసి. ఆధ్వర్యంలో ఆటో. టాక్సీ. డ్రైవర్ల ధర్నా

విశాలాంధ్ర -తిరుపతి : స్థానిక తిరుపతి ఆర్టిఓ. కార్యాలయం ఎదుట ఆటో .టాక్సీ డ్రైవర్లు రాష్ట్ర పిలుపులో భాగంగా ధర్నా నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ఆటో యూనియన్ జిల్లా కార్యదర్శి ఎన్. శివ ఏఐటియుసి. జిల్లా కార్యదర్శి కేతారి రాధాకృష్ణ.ముఖ్య అతిథులుగా పాల్గొని కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం రవాణా రంగము కార్మికులకు అధిక పెనాల్టీలు వేసే జీవో నెంబర్ 21ని తీసుకొచ్చి కార్మికుల కడుపు కొట్టడానికి ప్రయత్నిస్తోంది అదేవిధంగా దెబ్బతిన్న రోడ్లను బాగా చేయకుండా అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని ప్రయాణించాల్సి వస్తోందన్నారు పెట్రోల్ డీజిల్ సిఎన్జి ధరలపై వ్యాటు చెస్ పన్నుల పేరుతో వాహనదారుల నుండి వందల కోట్ల రూపాయలు గుంజుకుంటుందని లైసెన్స్ కలిగిన డ్రైవర్లకు వాహన మిత్ర 10000 ఇవ్వాలని ప్రైవేట్ ఫైనాన్సర్ల ఆగడాలు అరికట్టి కొత్త వాహనాలకు ప్రభుత్వమే బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేయించాలని వాహనాలపై వచ్చే ఆదాయం నుండి డ్రైవర్లకు ఈఎస్ఐ పిఎఫ్ తో కూడిన సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి డ్రైవర్ల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని భారీగా పెంచిన థ్రాడ్ పార్ట్ ఇన్సూరెన్సు 50 శాతం తగ్గించాలని పెంచిన గ్రీన్ టాక్స్ తగ్గించాలని డ్రైవర్లను దోపిడీ చేసే ఈ చలానా విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో నాయకులు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు. జయలక్ష్మి జిల్లా నాయకులు బి. నదియా సి.హెచ్ .శివ .ఏపీ. బాల నగర ఏఐటీయూసీ అధ్యక్షుడు కేవై.రాజా. ఎం .వెంకటేష్. సురేష్. సూరి. సతీష్. శంకర .భాస్కర .కుమార. పార్వతి .పరశురాం .ప్రమీల .వనిత .తదితరులు పాల్గొన్నారు

నీరు పారిశుద్ధ్యం పరిశుభ్రత పై ఆర్పీలకు అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణంలోని మెప్మా మహిళా సంఘం కార్యాలయంలో గురువారం రోజున మహిళా సంఘాలఆర్పీలకు నీరు పారిశుద్ధ్యం పరిశుభ్రతపై ఏపీ ఎంపఎస్ వారు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మెప్మా సి ఏ మధుసూదన్ రెడ్డిమాట్లాడుతూ మహిళా సంఘాల ఆరోగ్య సంరక్షణ కొరకు ఈ అవగాహన కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏపీ ఎంపఎస్ వారు నిర్వహించారని తెలియజేశారు మహిళలంతా ఆరోగ్యం పై శ్రద్ధ వహించి తమ కుటుంబ సభ్యులను ఆరోగ్యవంతులను చేయడం కోసం త్రాగే నీరు పట్ల పరిసరాల పరిశుభ్రత పై పారిశుద్ధ్య కార్యక్రమాలు పై మరుగు దొడ్ల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు మనం మన చుట్టూ ఉన్నవారు ఆరోగ్యంగా ఉన్నప్పుడే రాష్ట్ర ప్రజలు కూడా బాగుంటారని కోరారు మెప్మా మహిళా సంఘాల్లో ఉన్న ప్రతి మహిళకు ఆరోగ్య సూత్రాలపైఅవగాహన కల్పించాలని సూచించారు ప్రతి ఒక్కరూఆరోగ్యపరమైన ఆహారం తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఏపిఎంఏఎస్ రోస్ సోము కుమార్ మెప్మా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాలన్నదే సీఎం జగన్ ధ్యేయం

విశాలాంధ్ర - పెద్దపంజాణి : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికి రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించి ప్రజల ముఖాలలో సంతోషం చూడాలన్నదే ఆయన ధ్యేయం అని పలమనేరు ఎమ్మెల్యే వెంకటే గౌడ అన్నారు గురువారం మండలంలోని కోగిలేరు పంచాయతీ బసవరాజు కండ్రిక గ్రామంలో మీ గడప వద్దకు మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో పాల్గొన్నారు ఎమ్మెల్యే గ్రామంలోని ప్రతి ఇంటి గడపగడపకు వెళ్లి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలు అర్హులైన వారందరికీ అందుతున్నాయా లేదా అని ప్రజలను అడిగి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు ప్రజల సంక్షేమం కోసం ప్రతి పంచాయతీలలో సచివాలయాలు ఏర్పాటు చేశామన్నారు సంక్షేమ పథకాలు అర్హులైన ఉండి సంక్షేమ పథకాలు అందకపోతే తమ దృష్టికి తెస్తే సచివాలయ సిబ్బందికి చెప్పి వెంటనే పరిష్కరిస్తామన్నారు కోగులేరు పంచాయతీలోని ప్రజలకు ఎలాంటి సమస్య ఉన్న సర్పంచ్ రమేష్ బాబుకు తెలియజేస్తే వెంటనే పరిష్కరిస్తారని అన్నారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఎంఈఓ ఎంపీడీవో ట్రాన్స్కో ఏ ఈ మండల స్థాయి సిబ్బంది వైఎస్ఆర్సిపి నాయకులు ఎంపీపీ రెడ్డప్ప జడ్పిటిసి సుష్మా బాగా రెడ్డి మండల వైసిపి కన్వీనర్ బాగారెడ్డి ఎంపీటీసీ పరంధామ శివ శంకర్ రెడ్డి భాస్కర ధనంజయ హరి ప్రసాద్ రెడ్డి తమ్మిరెడ్డి శంకరప్ప పృథ్వి ప్రసాద్ రెడ్డి సుహెబ్ మోహన్ రెడ్డి మండల స్థాయి వైఎస్ఆర్సిపి నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా హజరత్ టిప్పుసుల్తాన్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - పుంగనూరు: హజరత్ టిప్పుసుల్తాన్ జయంతి వేడుకలను హజ్రత్ టిప్పు సుల్తాన్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం రోజున పట్టణ పరిధిలో ఉన్న మైనార్టీ నాయకులు మైనార్టీ సంఘాలు మైనార్టీ సభ్యులు ను కలుపుకొని ఐక్యమత్యంగా స్నేహభావంతో టిప్పు సుల్తాన్ చరిత్రను ప్రజలకు వివరిస్తూ ఎన్ఎస్ పేట నుండి గోకుల్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించి సాటి చెప్పడం జరిగింది మైనార్టీ సభ్యులు కేక్ కట్ చేసి ఒకరికొకరు పంచుకొని ఘనంగా సంబరాలు జరుపుకోవడం జరిగింది అనంతరం నిరుపేదలకు అన్నదానం నిర్వహించారు ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు మాట్లాడుతూ నేటి యువ ముస్లిం సోదరులు పోరాట యోధుడు టిప్పు సుల్తాన్ ను ఆదర్శంగా తీసుకొని భవిష్యత్ తరాల కొరకు ముందుకు వెళ్లాలని సూచించారు.

ఎమ్మెల్యేకు తాళ్లపల్లి గ్రామస్తులు కృతజ్ఞతలు

విశాలాంధ్ర - పెద్దపంజాణి : తాళ్లపల్లె పంచాయతీ ప్రజల తరపున మా ఎమ్మెల్యే వెంకటే గౌడ్ కు తాళ్లపల్లి పంచాయతీ మా అమ్మమ్మ వాళ్ళ గ్రామం తమ్మిరెడ్డిపల్లి గ్రామం గత 30 సంవత్సరాలుగా రోడ్డు మార్గం లేక ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతుంటే దాదాపు నాలుగు కిలోమీటర్లు సుమారు 2 కోట్లు వ్యయంతో మా పలమనేరు నియోజకవర్గ ఎమ్మెల్యే వెంటే గౌడ్ ఆశీస్సులతో గురువారం తమ్మిరెడ్డి పల్లి గ్రామం 30 సంవత్స రాల తర్వాత తారు రోడ్డు వేయించుకున్న సందర్భంగా తమ్ముారెడ్డిపల్లి గ్రామ ప్రజలు ఆయనకి మేమెప్పుడూ జీవితాంతం రుణపడి ఉంటామని కోరుకుం టున్నాంరాబోయే రోజుల్లో ఆయనే ఎమ్మెల్యేగా చూడాలని కోరుకుంటూ తమ్మిరెడ్డిపల్లి గ్రామ ప్రజలు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్ర మంలో ఎమ్మెల్యే తమ్ముడు పార్థసార రెడ్డి, సర్పంచ్ మల్ రెడ్డి, వైఎస్ఆర్సిపి తమ్మిరెడ్డిపల్లి ఇంచార్జ్ రమేష్ రెడ్డి, రెడ్డప్ప రెడ్డి, సుబ్రమణ్యంరెడ్డి, ల తో పాటు తదితరులు పాల్గొన్నారు.

పలమనేరు డిఎస్పిగా సుధాకర్‌రెడ్డి బాధ్యతలు

విశాలాంధ్ర -పలమనేరు : పలమనేరు సబ్ డివిజన్ డీఎస్పీగా సుధాకర్ రెడ్డి గురువారం బాధ్యతలు చేపట్టారు. గతంలో కూడా సుధాకర్ రెడ్డిపని చేయడం జరిగిందన్నారు.గతంలో ఇక్కడ పనిచేస్తున్న సీఎం గంగయ్య మంగళగిరి హెడ్ కోటర్ లో రిపోర్ట్ చేసుకోవలసినదిగా ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చారు.

డిఎస్పిని కలిసిన ఏఎంసీ చైర్మన్

విశాలాంధ్ర -పలమనేరు : పలమనేరు డిఎస్పీగా పి సుధాకర్ రెడ్డి గురు వారం ఉదయం బాధ్యతలు చేపట్టడంతో ఆయన కార్యాల యానికి ఏఎంసీ చైర్మన్ హేమంత్ కుమార్ రెడ్డి మా జీ టౌన్ కన్వీనర్, కౌన్సిలర్ మండిసుధా ఇద్ద రూకలిసిడి.ఎస్ .పిసుధాకర్‌రెడ్డినికలసిశాలువా కప్పి పూల బొకే అందించి ఘనంగా సన్మానించారు.

ఆపరేషన్ గ్రీన్ ప్రాజెక్ట్ టొమాటో వ్యాలూ చైన్‌డెవలప్మెంట్



విశాలాంధ్ర -పలమనేరు :గంగవరం మండలంలోని మామడుగు దగ్గర ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌ను ట్రైల్ రన్ చేయుటకు విచ్చే సిన శ్రీ చిరంజీవి చౌదరి ఐ ఎఫ్ ఎస్ ప్రిన్సిపల్ సెక్రటరీటు గవర్నమెంట్ మార్కెటింగ్ అండ్ కో అపరేషన్ అండ్ ఫుడ్ ప్రాసెసింగ్ డిపార్ట్మెంట్ వారు ఏ పి ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ సిఈఓశ్రీఎల శ్రీధర్‌రెడ్డి పలమనేరు మార్కెట్ కమిటీ చైర్మన్ పి.హేమంత్ కుమార్ రెడ్డి, మార్కెట్ యార్డ్ కార్యదర్శి వి.సంజీవకుమార్,డి.డీ.హెచ్ చిత్తూరు, ఏ.డి .హెచ్ పల మనేరుజిల్లా నుంచి వచ్చిన ఎఫ్ పి ఓ సంఘాలు రైతు సోదరులు వివిధ లీఫ్,నింజా,జర్మన్ కర్పొరేట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

డిగ్రీ మొదటి సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో కుప్పం డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రభంజనం



విశాలాంధ్ర - కుప్పం: డిగ్రీ మొదటి సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో కుప్పం డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యుత్తము ప్రతిభ కనబరిచి యూనివర్సిటీ స్థాయిలో ర్యాంకులు సాధించారని కళాశాల చైర్పర్సన్ శాంతా నాగరాజ్ గారు తెలిపారు. బి.ఎస్.సి నందు ఎం.ప్రియాంక - 9.89 పాయింట్స్, ఎం.రాజేశ్వరి -9.68 పాయింట్స్, బీఎస్సీ ఎం.ఎస్.సి.ఎస్ నందు ఎం.రూప- 9.67 పాయింట్స్, ఐ. హసీన - 9.41 పాయింట్స్,బి.కాం(సి.ఏ)నందు వనిత -9.21 పాయింట్స్ పూజా - 8.86 పాయింట్స్, బీఎస్సీ (బి.జెడ్.సి) నందు ఎం.యశ్వస్తి-9.10 పాయింట్స్, ఎం. తేజశ్రీ-8.80పాయింట్స్,బీబీఏనందు గురుప్రసాద్ -8.13 పాయింట్స్, రాము - 8:33 పాయింట్స్ మార్కులతో కళాశాల. టాపర్లుగా నిలిచారన్నారు. అదే విధంగా గణితంలో 8 మంది విద్యార్థులు 10కి 10 పాయింట్స్, స్టాటిస్టిక్స్‌లోఇద్దరు విద్యార్థులు 10 కి 10 పాయిం ట్స్ మార్కులు సాధించారని తెలిపారు. ఈ ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులనుఈసందర్భంగాఅభినందించారు. ఈ కార్యక్ర మంలో కళాశాల ప్రిన్సిపాల్ అ.సుధారాణి, అద్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచి మృతికి నివాళులర్పించిన విజయ్‌భాస్కర్‌రెడ్డి

విశాలాంధ్ర - పెద్దపంజాని: మండలంలోని పెనుగొలకల పంచాయతీ తిప్పిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రాజారెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు గురువారం రాష్ట్ర వైఎస్ఆర్సిపి ప్రధాన కార్యదర్శి విజయభాస్కర్ రెడ్డి గ్రామానికి చేరుకుని మాజీ సర్పంచ్ రాజారెడ్డి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు మృతుని కుటుం బానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు అలాగే తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రివర్యులు అమర్నాథ్ రెడ్డి గారి సతీమణి రేణుకమ్మ పార్థివదేహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమానికి మండల కో ఆప్షన్ రహీం తుల్లా మధుసూదన్ రెడ్డి వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

అయ్యా ఇదేనా జగనన్న గోరుముద్ద

విశాలాంధ్ర-పాలసముద్రం : రాష్ట్రంలో సీఎం జగన్మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నవరత్నాలలో భాగమైన జగనన్న గోరు ముద్ద పథకం ఒకటి ఈ పథకంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే ప్రతి పేద పిల్లలకు పౌష్టికమైన ఆహారం అందించాలన్నదే ఈ పథకం ముఖ్య ఉద్దేశం అయినా కింది స్థాయిలో ఇది పూర్తిగా అమలు కావడం లేదు అందుకు నిద ర్శనం ఆముదాల ప్రభుత్వ పాఠశాల ఈ పాఠశాలలో 9 మంది విద్యా ర్థులు ఉన్నారు ఈ తొమ్మిది మంది విద్యార్థులకు కూడా మెనూ ప్రకారం భోజనం అందించడంలో పూర్తిగా విఫలమయ్యారు మధ్యాహ్నం పిల్లలకు వడ్డిస్తున్న భోజనం చూస్తే గట్టిగా ఉన్న పొంగల్ వేరుశెనగ చెట్నీ తప్ప మరొకటి లేదు మన పిల్లలకైతే పెడతామని వాళ్ళు ఒకసారి ఆలోచిం చుకోవాలి ఇకనైనా ఉన్నత అధికా రులు స్పందించి పేద పిల్లలకు సక్రమంగా భోజనం అందేలా చూడాలి.

ఆర్కేవీబీ పేటలో పరిసరాలు శుభ్రం

విశాలాంధ్ర -కార్వేటినగరం :మండల పరిధిలోని ఆర్కేవీబీ పేట ఇందిరా కాలనీ వద్ద గురువారం జిల్లా కలెక్టర్ హరినారాయణ ఆదేశాల మేరకు ఉదయం కార్యదర్శి లోకేష్ బాబు పర్యవేక్షణలో పరిసరాలను పరిశుభ్రం నిర్వహించరు. డ్రైనేజీ కాలువ వద్ద పిచ్చి మొక్కలను తొలగించరు. రోడ్డు పక్కనే శుభ్రంగా ఉంచడంతో కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేశారు.

అర్హులందరికీ ఇంటి పట్టా మంజూరు చేయండి

విశాలాంధ్ర- ఎస్ఆర్ పురం: అర్హులైన పేదవారి అందరికీ వెంటనే ఇంటి పట్టా మంజూరు చేయాలని ఆర్డీవో రేణుక అన్నారు. శ్రీరంగ రాజపురం మండలం మండల తహసిల్దార్ కార్యాలయంలో అకస్మా కంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు అనంతరం తాసిల్దార్ విఆర్ఓ సర్వేర్లతో సమీక్ష సమా వేశం ఏర్పాటు చేసి అర్హులైన ప్రతి పేదవానికి ఇంటి పట్టా వెంటనే మంజూరు చేయాలని,భూ సమస్య లను వెంటనే పరిష్కరించి, అధికా రులు ప్రజలకు అందుబాటులోఉండాలని అన్నారు. ఈ కార్యక్ర మానికి తాసిల్దార్ ఎమ్మార్వోసర్వేయర్‌మురళి,ఆర్ఐత్యాగరాజులు,దేవివీఆర్వోస్‌ర్వేర్లుపాల్గొన్నారు

శ్రీవారి లడ్డూ పరిమాణం, బరువుపై అపోహలొద్దు: టీటీడీ

● లడ్డూ ప్రసాదం 160 గ్రాముల నుండి 180 గ్రాములు బరువు కలిగి వుంటుంది

విశాలాంధ్ర – తిరుపతి : ప్రతి రోజు పోటు కార్మికులు తయారు చేసిన లడ్డూ ప్రసాదాలను ఒక ప్రత్యేక ట్రేలో ఉంచి, ప్రతి ట్రే బరువును పోటు అధికారులు తనిఖీ చేస్తారు. అనంతరం లడ్డూ ప్రసాదాలను కౌంటర్లకు తరలించి, భక్తులకు అందిస్తారు. ఇందులో పూర్తి పారదర్శకత ఉంటుంది. వేయింగ్ మిషన్‌లో సాంకేతిక సమస్య కారణంగా మైనస్ 70 అని ఉండటం, కాంట్రాక్టు సిబ్బంది అవగాహన లోపం కారణంగా లడ్డూ బరువుపై భక్తులు అపోహలకు గురయ్యారు. లడ్డూ బరువు కచ్చితంగా 160 నుండి 180 గ్రాములు ఉంటుంది. కొన్ని వందల సంవత్సరాలుగా అత్యంత భక్తి శ్రద్ధలతో లడ్డూ ప్రసాదాన్ని పోటు కార్మికులు తయారు చేస్తున్నారు. అదేవిధంగా లడ్డూ బరువు, నాణ్యత విషయంలో కూడా టీటీడీ ఏనాడు రాజీ పడలేదు. సాధారణంగా లడ్డూ కౌంటర్ల వద్ద ఏదేని ఇబ్బంది తలెత్తితే వేంటనే అక్కడ అందుబాటులో ఉన్న లడ్డూ కౌంటర్ అధికారికి తెలియజేస్తే, అక్కడిక్కడే సమస్యను పరిష్కరించే వ్యవస్థ టీటీడీలో ఉంది. కానీ సదరు భక్తుడు ఇవిఏమి చేయకుండా సోషల్ మీడియాలో టీటీడీపై ఇలాంటి ఆరోపణలు చేయడం శోచనీ యం. కావున భక్తుడు ఆరోపించినట్లు లడ్డూ పరిమాణం, బరువులో ఎలాంటి వ్యత్యాసం లేదు. సామాజిక మాధ్యమాలలో వస్తున్న ఇలాంటి అపోహలను భక్తులు నమ్మవద్దని టీటీడీ కోరడమైనది.

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

వైన్ షాప్‌ను తక్షణమే తరలించాలి

విశాలాంధ్ర– తిరుపతి : తిరుపతి నగరంలో టౌన్ క్లబ్ ఎదురుగా ఇంద్రానగర్‌లో నడపబడుతున్న వైన్ షాపును తక్షణమే తరలించాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య రాష్ట్ర అధ్యక్షురాలు జయలక్ష్మి, సిపిఐ జిల్లా కార్యదర్శి పి. మురళి కోరారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య (ఎన్ఎఫ్ఐ డబ్ల్యు)ఆధ్వర్యంలో గురువారం ఉదయం 11 గంటలకి తిరుపతి అర్బన్ ఎస్పీకి, 12 గంటలకి డిఆర్ఓకి వినత పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సంద ర్భంగా వి.జయలక్ష్మి, పి. మురళి మాట్లాడుతూ తిరుపతి నడిబొడ్డున ఎస్పీ కార్యాలయం అనుకొని విశ్వవిద్యాలయాల మధ్య నిరంతరం వేలాదిమంది విద్యా ర్థులు సందర్శిస్తున్న ప్రాంతంలో వైన్ షాప్ పెట్టడం వల్ల స్థానికంగా ప్రజలు, విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మద్య పానం నిషేధం చేస్తాం అని చెప్పి అధికారం లేక వచ్చిన తర్వాత విచ్చలవిడిగా ప్రభుత్వమే వైన్ షాపులు ఏర్పాటు చేసి జనాలు రద్దీగా ఉన్న ప్రాంతంలో మద్యం అమ్మడం వల్ల తాగేసిన రౌడీ మూకలు ప్రజలపై దాడులు చేస్తున్నారని అన్నారు. ప్రజలకు విద్యార్థులకు ఇబ్బంది జరగకుండా వైన్ షాప్ ను తక్షణమే మార్చాలని వారిని కోరారు. ఎస్పీ, డిఆర్ఓ స్పందిస్తూ ఎక్సైజ్ అధికారులు దృష్టికి తీసుకెళ్లి తక్షణమే మారుస్తామని హామీ ఇచ్చారు. వైన్ షాప్ తెరిచిన భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో వైన్ షాప్ తరలించేంతవరకు పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి నగర కార్యదర్శి జిల్లా విశ్వనాథ్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కే రాధాకృష్ణ, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నదియా,మంజులమ్మ, రత్నమ్మ, కేవైరాజా,ఎన్.శివ,వెంకటేష్ , సూరి, ప్రమీల, విజయ,పార్వతమ్మ,అలివేలమ్మ, సత్య ,సరిత ,అఖిల తదితరులు పాల్గొన్నారు.

కల్తీ నేతితో ముక్కంటి భక్తులకు బోల్తా

● ఫలించని అధికారుల ప్రయత్నాలు ●

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: శ్రీకాళహ స్తీశ్వర ఆలయ ప్రాంగణంలో చాలా కల్తీ నేతి దీపాలు విక్రయిస్తూ భక్తులను నిలువు దోపిడీ చేసే వారు. ధర్మకర్తల మండలి అధ్యక్షులుగా అంజూరు తారక శ్రీనివాసులు బాధ్యతలు చేపట్టిన తరువాత ఈ కల్తీ నేతి దీపాలపై ప్రత్యేక దృష్టి సారించారు. కల్తీ నేతి దీపాలు విక్రయించకుండా నెల రోజులకు పైగా ఆపేశారు. వ్యాపారులు అంజూరు తారక శ్రీనివాసులుపై రాజకీయ ఒత్తిళ్లు తేవడంతో మళ్లీ నేతి దీపాలు విక్రయించుకోవడానికి అనుమతి ఇవ్వాల్సి వచ్చింది. అయితే నేతి అసలైన నేతి దీపాలు మాత్రమే విక్రయించాలనే నిబంధన విధించారు. ఇందుకు వ్యాపారులు కూడా అంగీకరించారు. ఇలా కొన్ని రోజుల పాటు ఈ నిబంధన పాటించారు. ఇందుకు అందరూ సంతోషిం చారు. అయితే కార్తీకమాసం ఆరంభమైనప్పటి నుంచి వ్యాపారులు మళ్లీ అడ్డదారులు తొక్కుతూ అక్ర మాలకు పాల్పడు తున్నారు. కార్తీకమాసం కావడంతో ముక్కంటి ఆలయం వద్ద దీపాలు వెలిగించడానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. ఇదే అదనుగా దీపాలు విక్రయించే వ్యాపారులు అక్రమాలకు తెర లేపారు. ఇందులో శ్రీకాళహస్తి పట్టణం సూపర్ బజారు కూడలి సమీ పంలో ఉండే ఓవ్యాపారి కీలక పాత్ర పోషిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈయన నెయ్యికి బదులు వేరే నూనెను నేతి దీపాల వ్యాపారులకు విక్రయిస్తున్నాడు. ప్రస్తుతం మార్కెట్ ధర ప్రకారం 50గ్రాముల నెయ్యి రూ.45లు పలుకుతోంది. అయితే ఈయన నెయ్యి పేరుతో 50గ్రాముల నూనెను రూ.6.50కు వ్యాపారులకు ఇస్తున్నాడు. ఇలా 20 సీసాలను రూ.130కి వ్యాపారులకు ఇస్తున్నాడు. అదేఅసలు నెయ్యి అయితే 20 సీసాలకు రూ.900లు చెల్లించాల్సి ఉంటుంది. ఈ కారణంగా నేతి దీపాల వ్యాపారులు అసలు నేతికి బదులు ఈ నూనెను కొనుగోలు చేసి భక్తులకు నేతి ధరకే అంటగడుతున్నారు. ఇదిఅసలైన నెయ్యిఅని చెబుతున్నారు.ఒక్కోదీపంరూ.100వంతునభక్తులకువిక్రయిస్తున్నారు. ఈ దీపం రూ.50లు కూడా ఉండదు. అయినారెట్టింపు ధరకు భక్తులకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. ఈ విషయం అధికారులకూ తెలుసు. అయినా ఎందుకో చర్యలు తీసుకోవడంలేదు. ఆలయఅధికారులు ,ధర్మకర్తలమండలి సభ్యులుఇకనైనా స్పందించి నేతిదీపాల పేరుతో జరుగుతున్న అక్రమాలను అరికట్టాల్సి ఉంది.

శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో జరిగే అక్రమాలను అరికట్టడానికి అధికారులు చేస్తున్న ప్రయత్నాలు ఫలించడం లేదు. వారు ఒక మార్గంలో అక్ర మాలు అరికడితే... కొంతమంది వ్యాపారులు మరో మార్గంలో అక్రమాలు తెరదీస్తున్నారు. భక్తులను నిలువునా మోసం చేస్తూ జేబులు నింపుకుంటున్నారు. నేతి దీపాల విషయంలో ఇదే జరుగుతోంది.

ముక్కంటి ఆలయంలో లీకేజీలు లేకుండా చేద్దాం

- తిరుపతి ఎంపీ గురుమూర్తి

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో లీకేజీలు అరిక ట్టడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని తిరుపతి పార్లమెంటు సభ్యులు మద్దిల గురుమూర్తి కోరారు. తిరుపతిలోని తన కార్యాలయంలో గురువారం ఆయన ముక్కంటి ఆలయ లీకేజీలపై అధికారులతో సమీక్షించారు. రాజగో పురం అనుభ వాలను దృష్టిలో ఉంచుకుని ముందు జాగ్రత్త తీసుకోవాలని ఆయన సూచించారు. ఆలయానికి సంబంధించిన పునాదులు...అలాగే ఆలయ పరిసరాల్లో ఏర్పడ్డ పగుళ్లలో నీరు దిగి పునాదులు బలహీనమయ్యే ప్రమాదం ఉందా అనే కోణంలో కూడా క్షుణ్ణంగా పరిశీలన జరపాలని అధి కారులను కోరారు. ఈ లీకేజీ నివారణ పనులు సమన్వయంతో పూర్తి చేయా లని ఆయన కోరారు. ఇందులో తనని కూడా భాగస్వామిని చేయాలని... ఈ పనులు త్వరగా పూర్తి చేసేందుకు తనవంతు సహకారం అందిస్తానని వారికి తెలియజేసారు. ఈ సమీక్ష సమావే శంలో ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, దేవా దాయశాఖ సీఈ శ్రీనివాస్, ఆలయ ఈవో కేవీ సాగర్ బాబు, ఆలయ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.సురేష్, డిప్యూటీ డైరెక్టర్, టెక్నికల్ ఆర్కియాలజీ మ్యూజియమ్స్ ఆర్.శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : పేదల ఆరోగ్య పరిరక్షణే ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఈ క్రమంలోనే వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రభుత్వ ఆసుపత్రులను అభివృద్ధి చేస్తోంది. అలాగే ఆరోగ్యశ్రీ పథకం వర్తించని రోగులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సాయం చేస్తూ ఆర్థికంగా ఆదుకుంటోంది. ఇందులో భాగంగానే చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి గురువారం కొంత మంది బాధితులకు చెక్కులను పంపిణీ చేయగా బాధిత కుటుంబీకులు ఆయనకు కృతజ్ఞతలు తెలి పారు. తిరుపతి రూరల్ మండలం మంగళం పంచాయతీ బీటీఆర్ పురంకు చెందిన త్రివిక్రమ్ ప్రాణాపాయ స్థితిలో ఆసుపత్రికి చేరగా తన వైద్యం కోసం కుటుంబ సభ్యులు ఖర్చు చేసిన రూ.1.60లక్షలు చెక్కును ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి విడుదల చేశారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి చేతులు మీదుగా చెక్కును తీసుకున్న బాధిత కుటుంబ సభ్యులు సంతృప్తి వ్యక్తం చేశారు. తమ కుటుంబానికి వెన్ను దన్నుగా నిలిచిన మంగళం సర్పంచ్ వరలక్ష్మి రాంబాబు, మార్కెట్ యార్డు డైరెక్టర్ చిలమంద హరికృష్ణ లకు కృతజ్ఞతలు తెలిపారు.

పనులు వేగవంతం - బిల్లులలో జాప్యం

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : కార్పొరేట్ కు దీటుగా ప్రభుత్వ పాఠశాల అభివృద్ధిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం నాడు నేడు పనుల కింద రెండవ దశలో కొన్ని పాఠశాలలకు పనులను ఎంపిక చేసి నిర్మాణానికి ఆదేశాలు జారీచేశారు, పనులు అయితే శరవేగంగా జరుగుతున్నాయి గానీ బిల్లులు మంజూరులో జాప్యం జరగడంతో పనులు చేయిస్తున్న వారు నిరా శకు గురవుతున్న వైనం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో అదనపు గదిలో నిర్మాణానికి నాడు నేడు కార్యక్రమం ద్వారా ప్రభు త్వం నిధులు మంజూరు చేసింది. ఈ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య 900 పై చిలుక ఉండటంతో తరగతి గదులు కొరత ఏర్పడడం వలన పది అదనపు తరతులగదులను ప్రభుత్వం మంజూరు చేసింది. నిర్మాణ వ్యయం సుమారు కోటి 1,17లక్షల రూపాయలు పనులు చేపట్టిన కాంట్రాక్ట దారుడు 75% పనులు పూర్తి చేశారు, మండలంలో నాడు నేడు పనులును మండల విద్యా శాఖ అధికారి కే.రవీంద్రనాథ్ పర్యవేక్షి స్తున్నారు, జిల్లా అధికారులు బిల్లులు మంజూరు చేయడంలో నిర్లక్ష్యం ఆలస్యం చేయడం వల్ల పనులు ఆగిపోయే విధంగా ఉన్నాయి, సంబంధిత అధికారులు పనులు పర్యవేక్షించి పరిశీలించి బిల్లులు మంజూరు చేస్తే అనుకున్న ప్రకారం ముం దస్తుగానే భవననిర్మా ణపనులు పూర్తయి విద్యార్థులకు ఉపయోగప డుతుం ది. మండల కేంద్ర ంలోని స్థానిక ప్రధానోపాధ్యాయురాలు ఎల్ విజయ్ కుమారి నిర్మాణం పనులను పర్యవేక్షనలో కాంట్రాక్టర్ పనులలో నాణ్యత చూపుతున్నారు, జిల్లా అధికారులు స్పందిస్తే త్వరితగతిన పనులు పూర్తి అవుతాయి, విద్యార్థులకు ఉపయోగపడే విధంగా చర్యలు చేపట్టవలసిన అవసరం ఎంతైనా ఉన్నది.

డిఎస్పీకి అభినందనలు తెలిపిన కట్టా సుధాకర్ రెడ్డి

విశాలాంధ్ర - నాయుడుపేట: నాయుడుపేట డిఎస్పీగా బదిలీ పై వస్తున్న డిఎస్పీ రాజగోపాల్ రెడ్డికి వైసిపి రాష్ట్ర కార్యదర్శి కట్టా సుధాకర్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. గురువారం గూడూరు డిఎస్పీ కార్యాల యంలో కట్టా సుధాకర్ రెడ్డి డిఎస్పీ రాజగోపాల్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కట్టా సుధాకర్ రెడ్డి డిఎస్పీ రాజగోపాల్ రెడ్డి కి శాలువాలు కప్పి, పుష్ప గుచ్చం అందజేసి అభినందనలు తెలిపారు. అనం తరం ఆయన మాట్లాడుతూ నాయుడుపేట డివిజన్ లో నేర నివారణకు ప్రత్యేక చొరవ తీసుకొని ప్రజలకు మెరుగైన సేవాలాందించాలని డిఎస్పీ ని కోరారు.ఆయన వెంట మాజీ వైస్ ఎంపిపి నల్లు కస్తూరయ్య, ఓజిలి వైసిపి నాయకులు ముమ్మడి సుబ్బారావు తదితరులు వున్నారు.

వామ్మో ఎస్సై

● పరుగులు తీస్తున్న మందు బాబు

విశాలాంధ్ర- ఓజిలి: మండలంలోని మందుబాబులు వామ్మో ఎస్ఐ మేడం అంటూ పరుగులు తీస్తున్నారు. మండలంలో 26 పంచాయతీలు ఉన్నప్పటికీ రోడ్డు ప్రక్కల ఉన్న కొన్ని గ్రామాలలో మందుబాబులు మద్యం తెచ్చుకొని రోడ్డు ప్రక్కల తాగుతున్నాడంతో ఏమైనా ఇతర సమస్యలు వచ్చే అవకాశం ఉందని ముందుగానే గ్రహించిన సబ్ ఇన్స్పెక్టర్ ఆదిలక్ష్మి వీరిపై నిఘా పెట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించుతూ ఉండడంతో మందుబాబులు ఎస్సై జీవులు చూసి పరుగులు తీస్తున్నారు. మండలంలో మద్యం సేవించే ప్రాంతాలు మానమాల చెరువు సమీపంలో ఉన్న చెత్త కేంద్రం, ఓజీల చెరువు మరియు మండలానికి సమీపంలో ఉన్న గ్రావెల్ గుంటలో, రాచపాలెం చెరువు, వెంకటరెడ్డి పాలెం చెత్త కేంద్రం, వజ్జవారిపాలెం ఆర్ అండ్ బి రోడ్డు ప్రక్కన మద్యం సేవిస్తున్నట్లు సమాచారం.

కమ్ముకుంటున్న మేఘాలు – నేలరాలని చినుకులు

వర్షం కోసం అన్నదాతలు ఎదురుచూపులు నిండని చెరువులు, గుంటలు,వాగులు,కాలువలు

విశాలాంధ్ర -దొరవారిసత్రం : బంగాళాఖాతంలో లేసిన వాయుగుండం ప్రభావం రెండు రోజుల నుండి నల్లగా ఆకాశంలో మేఘాలు కమ్ముకుంటున్నాయి గాని చినుకులు మాత్రం నేల రాలడం లేదు. నల్లగా మేఘాలు కమ్మి ఈదురుగాలులు వీస్తున్నాయి కానీ వర్షం పడడం లేదు.దీంతో ఎల్డి పైరు వేసిన రైతులు వర్షం కోసం ఎదురుచూస్తున్నారు. దీనితోడు జోరుగా గ్రామాలలో వరి నాట్లు కూడా ప్రారంభమయ్యాయి. దొర వారిసత్రం మండల పరిధిలోని సుమారు 2500 హెక్టర్లు వరి ఏల్డి పంట వేశారు. మెట్ట ప్రాంతాల్లో వేసిన వరి పంటకు వర్షపు నీరు కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. గ్రామాలు తెలుగు గంగ కాల్వ సమీపంలో ఉన్న చెరువుల మాత్రమే నీటితో నిండి ఉన్నాయి. మిగతా గ్రామాల్లో ఉన్న చెరువులు ,వాగులు, వంకలు, కాలువలు నీరు లేక దర్శిస్తున్నాయి. అన్నదాతలు మాత్రం వ్యవసాయ పనిలో బిజీ బిజీగా మారి వర్షం కోసం ఎదురుచూపులు చూస్తున్నారు

గుక్కెడు మంచినీరు మాకు లేదా..? : దళితులు ఆవేదన

- సమస్యపై ఎంపీడీవోని కలిసి జనసేన నాయకులు



విశాలాంధ్ర - చిట్టమూరు: మండల పరిధిలోని మల్లాం మేజర్ పంచాయతీలో స్వచ్ఛమైన నీరు లేక ఉప్పునీరే దిక్కైందని ఇకనైనా దళితులను దృష్టిలో ఉంచు కొని తాగునీటిని అందించాలని చిట్టమూరు మండల జనసేన నాయకులు చిట్టమూరు మండలం ఎంపీడీవోకి వినతి పత్రం సమర్పి ంచారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు ఎంపీడీవోతో మాట్లాడుతూ మల్లాం గ్రామంలోనీ దళితువాడ, కోటిగుంట గిరిజన కాలనీ,కొక్కు పాలెం కి సోము సముద్రం అగ్రహారం చెరువు నుండి ఫిల్టర్ పాయింట్లు ద్వారా అధిక శాతం సెల్నేట్ కలిగిన ఉప్పునీటిని తాగునీరుగా సరఫరా చేస్తు న్నారని వాకాడు నుండి మల్లాం గ్రామానికి రావాల్సిన సీపీడబ్ల్యూ ఎస్ స్కీం నీరు నెలకి వారం రోజు లు కూడా సరిగా సరఫరా చేయడం లేదని రికార్డులు పరంగా ప్రతిరోజు నీరు ఇచ్చినట్లు అధికా రులు కాంట్రాక్టర్లకు బిల్లులు చేస్తున్నారని ఎంపీడీవో ప్రత్యేక శ్రద్ధ చూపి వాకాడు నుంచి రావాల్సిన సిపి డబ్ల్యూ ఎస్ స్కీం త్రాగునీటిని ప్రతిరోజు మల్లాం గ్రామ ప్రజలకు మరియు ఎస్సీ, ఎస్టీ కాలనీకు అందేలా చర్యలు తీసుకోవాలని చిట్టమూరు ఎంపీడీవోని జన సైనికులు కోరారు స్పందించిన ఎంపీ డీవో ఉన్నత స్థాయి అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని జనసేన నాయకులకు చెప్పారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు క్రాంతి,రాము, నవీన్,కళ్యాణ్,శరత్ తదితరులు ఉన్నారు.

సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలం : ఏఐటీయూసీ

విశాలాంధ్ర - సుళ్లూరుపేట : ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమ వుతున్నాయని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సి సుధాకర్ రెడ్డి ప్రభుత్వ వైఫల్యాన్ని ఎండగట్టారు. గురువారం స్థానిక రెవెన్యూ డివిజనల్ కార్యాలయం ముందు ఏపీ ఆటో డ్రైవర్స్ - వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్నటువంటి ఆందోళనలో ముఖ్యంగా ఆటో కార్మికులపై పెనాల్టీలు పెంచే విధంగా తీసుకువచ్చిన జీవో నెంబర్ 21 రద్దుచేయాలని, అలాగే ఆటో కార్మికులపై పెండింగ్ లో ఉన్న ఈ - చలాన్ లను రద్దు చేయాలని, పెట్రోలు, డీజిల్, సిఎన్జి గ్యాస్ లను జిఎస్టి పరిధిలోకి తీసుకురావడం ద్వారా ధరలను నియంత్రించాలని డిమాండ్ చేశారు.ఏఐటియుసి నియోజకవర్గ గౌరవాధ్యక్షులు శ్రీనివాసులు, కార్యదర్శి నాగేంద్రబాబులు మాట్లాడుతూ గుంతలమయమైన రోడ్లలో ఆటో కార్మికులు తమ దైనందిన జీవితాన్ని దుర్భరంగా గడుపుతున్నారని, ఆ రోడ్లపై ప్రయాణించడం మూలంగా వాహనాలు దెబ్బ తినడమే కాకుండా వారి ఆరోగ్యం కూడా దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆటో డ్రైవర్లకు,మెకానిక్ లకు పిఎఫ్, ఈఎస్ఐ పెన్షన్లతో కూడిన సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని ప్రైవేట్ ఫైనాన్షియర్ల ఆగడాలను అరికట్టి అర్హులైన ఆటో డ్రైవర్లకు వడ్డీ లేని బ్యాంకు రుణాలను ఇప్పించాలని కోరారు. ఆటో మరియు మోటార్ వాహనాలకు గ్రీన్ టాక్స్, రోడ్ టాక్స్ లను మినహాయించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్డిఓ కార్యాలయం నందు తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఏవో కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు నాగరాజు,మస్తాన్, బాబు, మధు, ఏ ఐ వై ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎం వినోద్ ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి తేరే సూర్య సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి బాలు మరియు ఆటో కార్మికులు పాల్గొన్నారు.

ఉద్యాన పంట సాగు యాజమాన్య చర్యలతో మంచి దిగుబడులు



విశాలాంధ్ర : ఎర్రవారిపాలెం: మామిడిలో సకాలంలో యాజమాన్య చర్యలు చేపట్టడం ద్వారా మంచి ఫలితాలు పొందవచ్చని తిరుపతి జిల్లా వ్యవసాయ శాఖ జిల్లా వనరుల కేంద్రం ఎడిఎ భాస్కరయ్య తెలిపారు. గురువారం యర్రవారిపాలెం మండలం ఉడయమాణిక్యం గ్రామం లో ఆత్మ పథకం క్రింద ఉద్యాన పంటల సాగు యాజమాన్యం పై ఎర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమంలొ ఆయన ప్రసంగించారు.డిసెంబర్ రెండో పక్షం లొ మామిడి చెట్లకు పొటాషియం నైట్రేటు(మల్టీ -కే)ను లీటరు నీటికి 10 గ్రా, ఫార్ములా- 4 లీటరు నిటికి 3 గ్రా వంతున కలిపి పిచికారిచెస్తే పూత బాగా వస్తుందని తెలిపారు. మామిడి లొ వర్షాలు ఆగిన తర్వాత తోటలొ తేలికగా దున్నడం వలన భూమిలో తడి ఆరి బెట్ట పరిస్థితులు ఏర్పడి పూత బాగా వస్తుంది అని తెలిపారు. డిసెంబర్ ఆఖరి వారంలొ మామిడి చెట్లకు అసిఫెట్ లీటరు నీటికి 1.5గ్రా పిచికారి చెస్తే తేనె మంచు పురుగును తొలి దశ లొనె నివారించ వచ్చునని వివరించారు. పూత పిందె సమయంలో అవసరాలకు అనుగుణంగా అధికారుల సలహా మేరకు చీడ నివారణ చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమం లొ రైతులతో పాటు గ్రామ సర్పంచ్ లక్ష్మా రెడ్డి మండల వ్యవసాయ అధికారి ఖాదర్ బాషా ఆర్బికే సిబ్బంది పాల్గొన్నారు



ఉపాధి హామీ పనులు వేగవంతం చేయండి: ఎంపీడీవో

విశాలాంధ్ర పెళ్లకూరు: మండలంలోని సిరసనంబెడు పంచాయతీ సచివాలయంలో జాతీయ ఉపాధి హామీ పథకాల పనులను వంద రోజులకు వంద రోజులు పూర్తి చేయాలి. పనులలో అవకతవకలు ఉండకూడదు. వారి పని దినాలు ప్రతిరోజు హాజరేసి వారికి రావలసిన అమౌంటు బ్యాంకులో అకౌంట్ ద్వారా జమ చేయడం జరుగుతుంది. గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు ఉన్న వారందరూ తప్పనిసరిగా వంద రోజులు పని చేయాలని ఎంపీడీవో మాట్లాడడం జరిగింది. డబ్బులు త్వరగా వచ్చేందుకు నా వంతు కృషి చేస్తానని ఎంపీడీవో తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెంచలయ్య, పంచాయతీ సెక్రెటరీ వసంత్ కుమార్, మల్లీ, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

దయనేడుకు బస్సు సౌకర్యం కల్పించండి

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండలం పిల్లమేడు పంచాయతీ లోని దయనేడుకు బస్సు సౌకర్యం కల్పించాలని జనసేన నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వారు గురువారం శ్రీకాళహస్తి డిపో మేనేజరు రాజవర్ధన్ రెడ్డిని కలసి వినతిపత్రం సమర్పించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా ఇటీవల దయనేడులో పర్యటించిన సందర్భంగా స్థానికులు తమ సమస్యలను విన్నవించారన్నారు. ఈ నేపథ్య ంలో తాము ఈ సమస్యను అధికారుల దృష్టికి తెస్తున్నట్లు చెప్పారు. ఈ సమస్యను పరిష్కరించడానికి అధికారు లు సహకరిం చాలని వారు విజ్ఞప్తి చేశారు. ఇందుకు డిపో మేనేజరు సానుకూలంగా స్పందించారు. త్వరలోనే బస్సు సౌక ర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల అధ్యక్షులు కొప్పాల గోపి, శ్రీకాళ హస్తి మండల అధ్యక్షులు దండి రాఘవయ్య, నాయకులు రవి కుమార్ రెడ్డి, మణికంఠ పాల్గొన్నారు.

జి.ఓ.నెం. 21ని రద్దుచేయాలి :ఎఐటియుసి

విశాలాంధ్ర - రేణిగుంట : రాష్ట్ర ప్రభుత్వము విడుదల చేసిన జి.ఓ. నెం. 21 , రాష్ట్ర వ్యాప్తంగా ఆటో మరియు మోటార్ వాహనాలపై పెండింగ్ లో ఉన్న పోలీస్ ఈ-చలానాలు రద్దుచేయాలని ఎఐటియుసి మండల కార్యదర్శి బి. మోహన్ రెడ్డి, అధ్యక్షుడు కార్తిక్ ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. ఎఐటియుసి రాష్ట్ర సమితి పిలుపుమేరకు రేణిగుంట తహసిల్దార్ కార్యాలయం వద్ద గురువారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మోహన్ రెడ్డి, కార్తిక్ మాట్లాడుతూ ఆటో లు, మోటార్ వాహనాలపై భారీగా జరిమానాలు పెంచడం వలన డ్రైవర్లు ఇబ్బందులకు గురి అవుతు న్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రమాదకరంగా ఉన్న గోతు రోడ్లను పక్కాగా వేసి ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలన్నారు. ఫైనాన్సర్ల సిండికేట్ వ్యవస్థ, కార్మికుల వద్ద నుండి వడ్డీలకు చక్రవడ్డీలు వసూలు చేస్తున్న తీరుని అరికట్టాలని, బ్యాంకుల ద్వారా ఆటో కార్మికులకు వడ్డీలేని ఋణాలను ఇప్పిం చాలని తెలిపారు. ప్రభుత్వ తీరు మార్చుకొనేంత వరకు నిరసన ధర్నా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు మురళి, ఆటో కార్మికులు మురళి స్వామి సునీల్, శివ, రవిశంకర్, వెంకటేష్, రమేష్, పెంచలయ్య, జాన్ సెల్వా, రసూల్, ఉమా, శివగామి తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : విద్యార్థినులకు ప్రాథమిక హక్కులు, బాల్య వివాహాల నిర్మూలన పై న్యాయవాదులు, పారా లీగల్ వాలంటరీలు అవగాహన కల్పించారు. శ్రీకాళహస్తి సీనియర్ సివిల్ జడ్జి ఆదేశాల మేరకు శుక్రవారం శ్రీకాళహస్తి పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాల దగ్గర్లో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు విద్యార్థినులకు వారి ప్రాథమిక హక్కులు, విధులు, బాల్య వివాహాల నిర్మూలనపై న్యాయవాదులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిల్లలకు ఉచిత న్యాయ సలహాలు అందిస్తారని తెలిపారు. అదేవిధంగా వీరికి ఏమైనా సమస్యలు ఉన్న ఒక అర్జీపై గౌరవ సీనియర్ సివిల్ జడ్జి పేరు మీద అందించిన ఆ సమస్యను పరిష్కరించుటకు ప్రయత్నిస్తామని తెలిపారు. వారికి సమస్యవుంటే 100 ఫోన్ నెంబర్ గాని, 15100 ఫోన్ నెంబర్ గాని తెలియజేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు సునీత, పారా లీగల్ వాలంటరీలు, ఇంచార్జ్ ప్రిన్సిపాల్ బాబు, పాఠశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

పనులు వేగవంతం: కమీషనర్



విశాలాంధ్ర - పుత్తూరు టౌన్: పుత్తూరు పట్టణ ప్రాంతంలో కమీషనర్ కె.ఎల్.ఎన్ రెడ్డి చైర్మెన్ పట్టణంలోని రైల్వే అండర్ పాస్ దారిలో సీఫేజ్ వాటర్ ఉండటం వలన దారి మొత్తం పాచి పేరుకుపో యినందున పాదచారులు మరియు దివ్య చక్ర వాహనదారులు జారిపడటం నిత్య కృత్యం అయినందున వెనువెంటనే శానిటేషన్ సిబ్బంది ఏర్పాటు చేసి పేరుకు పోయిన మట్టి మరియు పాచిని తొలగించడం జరిగినది. నిప్పుకాలువ లో మట్టి దిబ్బలు మరియు ముళ్లపొదలు ఎక్సకావేటర్ సహాయంతో తొలగించడం వలన కాలనీ ప్రజలను వరద ముప్పు నుండి ప్రమాదం లేకుండా చర్యలు తీసుకోవడం జరిగినది.అలాగే కమిషనర్ కే ఎల్ ఎన్ రెడ్డి ఎన్జీవో కాలనీ సచివాయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు .హాజవు పట్టిక, మొదలకు రికార్డ్స్ తనిఖీ చేశారు.సిబ్బందిని సమయపాలన పాటించమని మధ్యాహ్నం 3 గంటలనుండి 5 గంటల వ్యవధిలో ఎట్టిపరిస్థితుల్లో కూడా సిబ్బంది సచివాలయంలో వుండాలని ఆదేశించారు ప్రజలకు నిత్యం అందుబాటులో వుండాలని ప్రభుత్వం వారి ఆదేశాలకు అనుగుణంగా నడచుకోవాలని సూచించారు. పురపాలక సంఘం నూతన కార్యాలయమ్ పనులను పర్యవేక్షించడం జరిగినది ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ సిబ్బందిలో తదితరులు పాల్గొన్నారు.

స్లాబ్ పనులను పరిశీలించిన ఎంఈఓ

విశాలాంధ్ర -దొరవారిసత్రం : దొరవారి సత్రం మండల పరిధిలోని వేణుబాక మండల ప్రాథమిక కోన్నత పాఠశాలలో నాడు నేడు కార్యక్రమంలో భాగంగా చేస్తున్న పనులను ఎం ఈ ఓ దారా మస్తాన య్య తనిఖీ చేశారు. ముందుగా పాఠశాలలో ఎండిఎం అమలు గురించి విద్యార్థుల ద్వారా తెలుసుకు న్నారు అనంతరం అక్కడ నాడు నేడులో భాగంగా 62 లక్షల రూపాయల నిధులు మంజూరైన విషయం తెలిసింది. ఈ నిధులతో వేగంగా పనులను పూర్తి చేయాలని కాంట్రాక్టర్లులకు తెలిపారు.